# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
27-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 347

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# అధికారులపై అపనమ్మకం!




2లో



## ఐఏఎస్, ఐపీఎస్ లను నమ్మని రేవంత్ రెడ్డి!

## అందుకే పదే పదే ఉన్నతాధికారుల బదిలీలు?

## 26 నెలల పాలనలో 18–20 సార్లు ట్రాన్స్ ఫర్లు

## దేశంలోనే అత్యధికసార్లు బదిలీలు చేసిన సీఎం

## సొంత టీంను ఏర్పాటులో ముఖ్యమంత్రి విఫలం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో పనిచేసే ఐఏఎస్ లను, ఐపీఎస్ లను నమ్మడం లేదా? సీఎం పదవి చేపట్టి రెండున్నరేళ్లు కావస్తున్నా.. తనదైన సొంత టీంను ఏర్పాటు చేసుకోలేకపోతున్నారా? అంటే.. ఐఏఎస్ లు, ఐపీఎస్ లను పదే పదే బదిలీ చేస్తున్న తీరు చూస్తే ఇది నిజమేననిపిస్తుంది. ఇప్పటికే 18–20 సార్లు ఐఏఎస్ లు, ఐపీఎస్ లను బదిలీ చేయడం ద్వారా ఈ విషయంలో రేవంత్ రెడ్డి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచారు.**

(క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో )

ఏ రాష్ట్రానికైనా నూతనంగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినవారు.. బ్యూరోక్రసీలో తనదైన టీంను నియమించుకోవడం సాధారణ విషయమే. పాలనపై పట్టు సాధించాలంటే ఇది తప్పక అవసరం కూడా. ఇందులో భాగంగానే తాము అధికారంలోకి రాగానే తమకు సమన్వయం కుదిరే ఐఏఎస్, ఐపీఎస్ లకు తాము కోరుకున్న బాధ్యతల్లో నియమించుకుంటుంటారు.




## భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

- మౌళిక వసతులతో పాటు..బ్రేక్‌ఫాస్ట్
- విజయ డెయిరీ ద్వారా అవసరమైన పాల సరఫరా
- రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం
- ప్రైవేట్ స్కూళ్ల ఫీజులకు కళ్లెం వేసేలా చర్యలు
- విద్యారంగంపై సమీక్షలో సిఎం రేవంత్ కీలక ఆదేశాలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు.

## ప్రపంచంలోనే నంబర్ వన్ నేతగా నరేంద్రమోడీ





### రెండో స్థానంలో ట్రంప్

న్యూఢిల్లీ క్రైమ్ మిర్రర్: ప్రపంచంలోనే కనువినీ ఎరుగని రీతిలో ఇన్‌స్టాలో వంద మిలియన్ ఫాలోవర్లతో నంబర్‌వన్ నేతగా రికార్డు సృష్టించాడు.

2లో

## వివాహ బంధంతో ఒక్కటైన విరోష్

హైదరాబాద్,ఫిబ్రవరి26(ఆర్ఎన్ఎ): నటులు విజయ్ దేవరకొండ, రష్మిక వివాహబంధంతో ఒక్కటైనట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం 10.10కి రష్మిక మెడలో విజయ్ మూడుముళ్లు వేసినట్లు



2లో

## వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేస్తాం

వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## పెన్షన్ల హామీ గుదిబండ కానుందా?

- పెంచితే ఖజానాపై భారీగా భారం
- పెంచకుంటే విపక్షాల నుంచి విమర్శలు
- మల్లగుల్లాలు పడుతున్న అధికార పక్షం



**హైదరాబాద్, క్రైమ్ మిర్రర్:** ఆరు గ్యారెంటీలు, పెన్షన్ల పెంపు, తులం బంగారంపై విపక్ష బిఆర్ఎస్ ఎక్కడిక్కడ నిలదీస్తోంది. దీనికితోడు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సర్కార్‌ను నిలదీసేందుకు సన్నద్ధం అవుతోంది. బడ్జెట్ లెక్కలు వేసుకుంటున్న ప్రభుత్వం ఈ మొత్తాలకు మరింత వెచ్చించాలంటే జంకుతోంది. ఇప్పటికే వేలకోట్లు అప్పులకు గాను వడ్డీలు చెల్లిస్తోంది. 2024 సామాజిక సర్వే లెక్కల ప్రకారం ప్రస్తుతం 42.7 లక్షల మందికి పింఛను అందుతోంది. ఇందుకోసం ప్రతి నెలా రూ.950 కోట్ల వరకు ఖర్చవుతోంది.

మిగతా 2లో

## నదుల అనుసంధానమే శ్రీరామరక్ష

- వంశధార నుంచి పెన్నా వరకూ నదులను అనుసంధానించాలి
- పోలవరం – నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుతో మేలు
- కాళేశ్వరం కట్టినా మేం అభ్యంతరం చెప్పలేదు
- గోదవరిలో వృధా జలాలు వినియోగంలోకి తెస్తాం
- నదుల అనుసంధానంతో తెలుగుతల్లికి జలహారతి పడతా
- తాగు,సాగునీటి సరఫరా లక్ష్యంగా ప్రాజెక్టుల నిర్మాణం
- సాగునీటి రంగంపై శాసనసభలో సీఎం చంద్రబాబు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** పోలవరం – నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని

మిగతా 2లో




## ది కేరళ స్టోరీ విడుదలకు బ్రేక్

సెన్సార్ బోర్డును తప్పుపట్టిన హైకోర్టు

## ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఎవోయూ
- ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు
- ఇజ్రాయిల్ పర్యటనలో ప్రధాని మోడీ ప్రకటన
- త్వరలోనే ఇండియా వస్తానన్న నెతన్యాహు



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఇజ్రాయెల్–భారత్ మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

మిగతా 2లో

## తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం



- పేదల ఇళ్లు కూల్చిన దుర్మార్గులు
- ముగ్గురు మంత్రుల పన్నాగం ఇది
- అసెంబ్లీలో మీ పక్షాన పోరాడుతాం
- కోర్టుల్లో పైసా ఖర్చు లేకుండా నిలబడతాం
- వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కెటిఆర్

**ఖమ్మం, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వచ్చే నెల16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభమవుతుందని ఖమ్మం ప్రజల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని అన్నారు. మీ అందరికీ న్యాయం జరిగేవరకూ మీ పక్షాన ప్రభుత్వంపై పోరాడతామని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే మీ అందరికీ ఇదే స్థలంలో ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని కేటీఆర్ భరోసా కల్పించారు. అందరూ ధైర్యంగా ఉండాలని అంటూ బాధితులకు కేటీఆర్ మాటిచ్చారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా కూల్చివేతలేనని ఆరోపించారు. ఖమ్మంలో కూల్చివేసిన కాలనీ చూశానని.. ముగ్గురు మంత్రులకు 60 ఎకరాల మీద కన్నుబడిందని ఆక్షేపించారు. ముగ్గురు మంత్రులు కలిసికట్టుగా ఈ దుర్మార్గం చేశారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎవరికీ తాము అన్యాయం చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అందరూ ధైర్యంగా ఉండాలని.. మీ అందరికీ అదే ప్రాంతంలో అక్కడే ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని మాటిచ్చారు. ఇక్కడి వారందరికీ అండగా నిలబడాలని తాను వచ్చానని చెప్పుకొచ్చారు. ఇళ్ల కూల్చివేతపై కోర్టుకి కూడా వెళ్దామని.. మీకెవరికీ ఒక రూపాయి ఖర్చు లేకుండా మీ తరఫున తమ లీగల్ టీం పోరాడుతుందని మాజీమంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పేదలు ఎంతో కష్టపడి కట్టుకున్నఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. రేవంత్ సర్కార్ కనికరం లేకుండా ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల ఇళ్లను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలో వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులను కలిశారు. ఇళ్లు కోల్పోయిన వెలుగు మట్ల బాధితులను కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మిమ్మల్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుస్తరు. మీకు అది చేస్తం.. ఇది చేస్తం.. అది చేస్తమని.. మీ 900 కుటుంబాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తాడు. మీరు ఐక్యంగా ఉంటేనే విజయం సాధిస్తరు.. లేదంటే వీళ్లు ఏం చేస్తరు. ఏ 100 మందితో వేలి ముద్రలు తీసుకొని మీకు అన్నేన్నో ఇస్తరు.. కేసీఆర్ 2000 డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించారు. వాటిలో కొన్ని మిగులున్నయట. ఆ ఇండ్లలో కొంతమందికిస్తమని చెప్పి వారిని లాక్కెళతారని కేటీఆర్ హెచ్చరించారు. ఓపీడీఆర్ వాళ్లు గతంలో ఎప్పుడో చేసిన పని. పాపం వాళ్లేం తప్పు చేయలేదు.. మీకు పట్టాలిప్పించారు. వాళ్లు తప్పు చేసిందేమి లేదు.. ఇప్పుడు వాళ్లను పట్టుకుని ప్రభుత్వం నానా మాటలు అంటోంది. ల్యాండ్ మాఫియానట.. ఎవడమ్మా ల్యాండ్ మాఫియా.. ఎవడైతే ఇవాళ మీ చుట్టూ వందల ఎకరాలు కొన్నాడో.. ఎవడైతే పేదవాడి ఇల్లు కట్టుకున్నడో వాడు మాఫియానా..? మీకు జరిగిన కష్టం.. మీ ఏడుపులు రాష్ట్రం మొత్తం చూసింది. మీ పిల్లలు, మీరు పడుతున్న అవస్థలు చూసే కేసీఆర్ సార్ మమ్మల్ని పంపించారు. దయచేసి ధైర్యంగా ఉండండి.. మీకు అన్ని రకాలుగా అండగా అజయ్ అన్న, మా ఎంపీ గాయత్రి రవిచంద్ర ఉంటారన్నారు. ఏ తప్పూ జరుగకపోతే ఆర్డీవోను ఎందుకు వెంటనే బదిలీ చేశారు. సమాధానం చెప్పాలే ప్రభుత్వం. మంత్రులు తప్పు చేయకపోతే.. నిజంగా ధైర్యముంటే వాళ్ళెందుకు రావడం లేదు.. ఇక్కడికి.. వాళ్లొచ్చి మాట్లాడాలి కదా.. అందుకే మీరు ధైర్యంగా ఉండండి. మీ వెంబడి కేసీఆర్ అన్న ఉన్నడు.. కేటీఆర్ అన్న ఉన్నడు. మేమంతా ఉన్నం. ఎట్టి పరిస్థితుల్లో మీకు న్యాయం జరిగేదాకా మేము అండగా ఉంటామని హామీనిచ్చారు. మీకు అన్ని కాగితాలున్నాయి.. కోర్టుకు పోదాం.. కోర్టుకు కూడా మీరు రూపాయి ఖర్చు పెట్టుకునే పని లేదు. పార్టీ తరఫున మేం కొట్లాడుతాం.. మీకు మేం అండగా ఉంటాం. మళ్లీ వస్తాం మిమ్మల్ని కాపాడుకుంటాం. న్యాయపరంగా పట్టాలిప్పించే ప్రయత్నం చేస్తాం. దయచేసి ఐకమత్యాన్ని కోల్పోకండి.. సంఘటితంగా, ఒక్కటిగా ఉండండని సూచించారు.

# అధికారులపై అపనమ్మకం!

(మొదటి పేజీ తరువాయి)

ఇంకా చెప్పాలంటే.. ఎన్నికలు జరుగుతున్న సమయంలోనే గెలుస్తామన్న అంచనాలు ఉన్న పార్టీలు తాము అధికారంలోకి వచ్చాక కీలక పదవులు ఎవరికి ఇవ్వాలన్నదానిపై బ్లూప్రింట్ తయారు చేసుకుంటుంటాయి. ఇందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మినహాయింపేమీ కాదు. కానీ, ఆయన మాత్రం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా తనదైన టీంను తయారు చేసుకోలేకపోతున్నారన్న అభిప్రాయాలున్నాయి. తనకు నమ్మకమైన వారెవరో గుర్తించలేక.. పదే పదే ఐఏఎస్ లు, ఐపీఎస్ లను బదిలీ చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే పలుమార్లు బదిలీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. గురువారం మరోసారి బదిలీలు చేపట్టడం, ఒకేసారి ఏకంగా 45 మంది ఐఏఎస్ లను బదిలీ చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

**ఐఏఎస్ లు 18 సార్లు బదిలీ..**

ఎప్పటిలానే పరిపాలనా అవసరాల దృష్ట్యా ఐఏఎస్ల బదిలీ చేసినట్లుగా ప్రభుత్వం చెబుతున్నా.. ఒకేసారి ఇంత మంది ఐఏఎస్ అధికారులకు స్థానచలనం కల్పించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రలో రేవంత్ సర్కారు కొలువు తీరినప్పటి నుంచి ఇప్పటివరకు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు ఎన్నిసార్లు బదిలీ అయ్యారన్నది చర్చకు వస్తోంది. 2023లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు 26 నెలల 19 రోజుల్లో కనీసం 18సార్లు ఐఏఎస్ లు బదిలీ అయ్యారు. 2024లో మొత్తం 11 సార్లు బదిలీలు జరిగాయి. ఈ ఏడాది జనవరిలో మూడు సార్లు, ఫిబ్రవరిలో 2సార్లు, జూన్ లో 2సార్లు, జులై, ఆగస్టు, అక్టోబరు, డిసెంబరులో ఒక్కోసారి చొప్పున బదిలీలు జరిగాయి. అంటే.. ఏడాదిలో ఏడు నెలల్లో బదిలీలు జరగటం గమనార్హం. ఇక 2025లో.. ఐదుసార్లు బదిలీలు జరిగాయి. సరాసరి ప్రతి రెండున్నర నెలలకు ఒకసారి బదిలీలు జరిగాయని చెప్పవచ్చు. ఈ ఏడాది (2026) ఇప్పటివరకు 2 నెలలు కూడా గడవలేదు. కానీ, ఇప్పటికే రెండుసార్లు పెద్ద ఎత్తున బదిలీలు జరిగాయి. ఈ నెలలో 55 మంది ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేశారు. ఇక ఐపీఎస్ ల బదిలీలు ఇప్పటివరకు 18-20 సార్లు అయ్యాయి. 2024లో ఐదు నుంచి ఏడుసార్లు ఐపీఎస్ ల బదిలీల రిగితే.. 2025లో ఏకంగా పదిసార్లు బదిలీలు జరిగాయి. 2026లో ఈ రెండు నెలల్లో ఇప్పటికి మూడుసార్లు బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. రేవంత్ ప్రభుత్వంలో ఐఏఎస్, ఐపీఎస్ బదిలీలు కొంచెం ఎక్కువగా జరుగుతున్నపరిస్థితి. ఏదైనా ప్రభుత్వం ఏర్పాటయ్యాక మొదటి రెండేళ్లలో భారీ ఎత్తున బదిలీలు జరగడం సహజమే అయినా.. రెండేళ్లు దాటాక కూడా అదే పనిగా బదిలీలు జరగటమే కాస్తంత గందరగోళానికి గురి చేయటంతో పాటు.. అధికారులను అభద్రతాభావానికి గురి చేస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయ. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు గడిచిన రెండేళ్లలో అత్యధిక ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలు ఎక్కువగా జరిగిన టాప్ 5 రాష్ట్రాల్లో తెలంగాణ ముందుంది.

# పెన్షన్ల హామీ గుదిబండ కానుందా?

(మొదటి పేజీ తరువాయి)

ఈ పింఛన్‌ను ప్రస్తుతానికి రూ.500 చొప్పున పెంచితే.. నెలకు సుమారు రూ.210 కోట్లు అదనంగా అవసరమవుతాయి. అంటే ఏడాదికి రూ.2500 కోట్లకు పైగా భారం ప్రభుత్వంపై పడనుంది. దీనిపై తుది నిర్ణయానికి వచ్చాక బ్జడెట్‌లో కూడా ప్రస్తావించే అవకాశాలున్నాయి. తొలి విడతలో పెంచాలని భావిస్తున్న మొత్తాన్ని కూడా కలిపి బ్జడెట్‌లో కేటాయింపులు చేయన్నుట్లు తెలుస్తోంది. కాగా, దివ్యాంగుల పింఛను పొందేవారు తక్కువ సంఖ్యలోనే ఉన్నారని, వీటి వరకు కొంత ఎక్కువ మొత్తం పెంచాలన్న విజ్ఞప్తులు కూడా ఉన్నాయి. అయితే అందరికీ ఒకే విధంగా, సమ స్థాయిలోనే పెంచాలని ప్రభుత్వం ప్రాథమికంగా ఒక అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. చేయూత ఫించన్లను ఇలా విడతల వారీగా పెంచుతూ ఎన్నికల నాటికి రూ.4 వేలకు తీసుకెళ్లాలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకు అధికారుల స్థాయిలో మాత్రం చర్చలు




మొదలుకాలేదు. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకున్నాకే తమకు సమాచారం చేరుతుందని ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేయూత పథకం కింద ఇస్తున్న పింఛన్‌ను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా.. పింఛను మొత్తాన్ని విడతల వారీగా పెంచాలన్న అభిప్రాయంతో ఉంది. ప్రస్తుతం చేయూత పథకం ద్వారా వృద్ధులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ రోగులు, డయాలసిస్ రోగులు, చేనేత, గీత కార్మికులు, బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2016 చొప్పున, దివ్యాంగులకు రూ.4016 చొప్పున పింఛను ఇస్తోంది. కానీ, ఎన్నికల సమయంలో చేయూత పింఛన్‌ను రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం వంటి హామీలను అమలులోకి తెచ్చిన రేవంత్‌రెడ్డి సర్కారు.. ఇప్పుడు పింఛన్ల పెంపుపై దృష్టి సారించింది. అయితే ఈ హామీని కొంతకాలం ఆగాక నెరవేర్చడమా? లేదంటే ఇప్పటి నుంచే విడతల వారీగా పింఛను పెంచుతూ వెళ్లడమా? అని ఉన్నత స్థాయిలో చర్చ జరిగినట్లు సమాచారం. విడతలవారీగా పెంచితే.. తొలి విడతలో రూ.500 పెంచాలన్న అభిప్రాయంతో ప్రభుత్వం ఉందని తెలుస్తోంది.

# ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

కుదరనుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. అలాగే ఇజ్రాయెల్‌లో కూడా త్వరలో యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. యూపీఐ పేమెంట్స్‌తో పాటు ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. రెండు దేశాల మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరగనున్నట్టు ఇరు దేశాల ప్రధానులు సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. మొత్తం 27 రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయి. మరోవైపు గాజాపై ప్రధాని మోదీ మరోసారి భారత్ వైఖరిని స్పష్టం చేశారు. మానవత్వం ఎప్పుడూ సంఘర్షణకు బలికాకూడదని అన్నారు. ప్రస్తుతం శాంతి ప్రణాళిక ద్వారా ఓ ముందడుగు పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని మోదీ హామీ ఇచ్చారు. కాగా, త్వరలోనే భారత పర్యటనకు రావాల్సిందిగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహును ఆహ్వానించారు. అంతకు ముందు ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ చేసిన ప్రసంగాన్ని నెతన్యాహు ప్రశంసించారు. ఆయన ప్రసంగం ప్రతి ఒక్కరినీ కదిలించిందని అన్నారు. భారత్‌కు రుణపడి ఉన్నామని అన్నారు. మోదీ తమకు స్నేహితుడు కంటే ఎక్కువని అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన రెండు దేశాల మధ్య సరికొత్త మైత్రికి నాంది పలికింది. విమానాశ్రయం నుంచి ఇజ్రాయెల్ పార్లమెంట్ వరకు మోదీకి లభించిన ఘన స్వాగతం ఈ పర్యటన ప్రాధాన్యతను చాటిచెప్పింది. పర్యటనలో భాగంగా నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తన వ్యక్తిగత విషయాన్ని ఒకటి పంచుకొని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు మాట్లాడుతూ.. తన భార్యతో తన మొదటి డేట్ ఒక భారతీయ రెస్టారెంట్‌లో జరిగిందని, ఆ భోజనం అద్భుతంగా ఉండటం వల్లే వారి బంధం బలపడిందని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి తాను, తన పిల్లలు కూడా భారత్‌కు రుణపడి ఉంటామని ఆయన అనగానే ప్రధాని మోడీ నవ్వు ఆపుకోలేక పోయారు.

# ది కేరళ స్టోరీ విడుదలకు బ్రేక్

**తిరువనంతపురం,(క్రైమ్ మిర్రర్):** సరిగ్గా విడుదలకు ఒక్కరోజు ముందు 'ది కేరళ స్టోరీ2' మూవీకి న్యాయపరంగా ఎదురుదెబ్బ తగిలింది. సినిమా ప్రచార చిత్రంలో కేరళను తప్పుగా చూపించారని, మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే అంశాలు ఉన్నాయని సామాజిక మాధ్యమాల వేదికగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సినిమా విడుదలపై స్టే విధించాలని, సెన్సార్ సర్టిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై గురువారం రాష్ట్ర హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) తీరును హైకోర్టు తప్పుపట్టింది. సినిమా పునః పరిశీలించాల్సిందిగా జస్టిస్ కురియన్ థామస్ సీబీఎఫ్‌సీకి సూచించారు. అప్పటివరకూ సినిమా విడుదలపై స్టే విధిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. 2023లో వివాదాల నడుమ విడుదలైన 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా ఈ సినిమా రూపొందింది. దీనికి కామాఖ్యా నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించగా విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించారు. ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా నటించారు. ప్రేమ మాయలో పడి కొందరు అమ్మాయిలు.. కన్నవాళ్లను ఎదురించి తమ ప్రియుడితోనే జీవితం అనుకుని దూరమవుతుంటారు. కానీ రోజులు గడుస్తున్నకొద్దీ ఆ ప్రేమే ఓ పెద్ద మోసమని తెలుసుకున్నాక దిక్కుతోచని పరిస్థితుల మధ్య ఎవరికీ చెప్పుకోలేని హింసని భరిస్తుంటారు. అలాంటి నిజజీవిత కథాంశంతో 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' రూపొందింది. ఫిబ్రవరి 27న ఈ మూవీని విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కేరళ హైకోర్టు ఉత్తర్వులతో ప్రస్తుతం వాయిదా పడింది.

## ప్రపంచంలోనే నంబర్ వన్ నేతగా నరేంద్రమోడీ

కాగా 2014 లో ప్రధాని మోడి తొలిసారిగా ఇన్‌స్టాలో చేరాడు. ఆయన యువతరానికి కనెక్ట్ కావడంతో పాటు సంఖ్య నానాటికి పెరుగుతూనే ఉంది. ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని మోదీ తరువాతి స్థానంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిలిచారు. ఆయనను ఇన్‌స్టాలో ఫాలో అయ్యే వారి సంఖ్య 43.2 మిలియన్‌లు. ఆ తరువాతి స్థానాల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతో (15 మిలియన్ ఫాలోవర్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డి సిల్వా (14.4 మిలియన్ ఫాలోవర్లు), తుర్కియే అధ్యక్షుడు ఎర్డొగాన్ (11.6 మిలియన్ ఫాలోవర్లు), అర్జెంటీనా ప్రెసిడెంట్ జేవియర్ (6.4 మిలియన్ ఫాలోవర్లు) ఉన్నారు. ట్రంప్‌తో పాటు ఆ తరువాత నాలుగు స్థానాల్లో ఉన్న నేతల ఫాలోవర్లు సంఖ్యను కూలిపి చూసినా ప్రధాని మోదీ కంటే తక్కువగానే ఉండటం గమనార్హం.

# వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేస్తాం

హైదరాబాద్,ఫిబ్రవరి26(ఆర్ఎన్ఎ): ఖమ్మం వెలుగుమట్ల ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. పేదలు కాంగ్రెస్ పేటెంట్ అని వ్యాఖ్యానించారు. తమది పేదల ప్రభుత్వమని తెలిపారు. తెలంగాణ హైకోర్టు ఆర్డర్ మేరకు వెలుగుమట్లలో భూదాన్ భూములని కులగొట్టింది వాస్తవమేనని చెప్పుకొచ్చారు. వెలుగుమట్లలో 2023లో బీఆర్ఎస్ కూడా అక్కడ ఇళ్లు కూలగొట్టిందని ప్రస్తావించారు. ఖమ్మంలో నష్టపోయిన నిరుపేదలందరికీ న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మాటిచ్చారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. కేటీఆర్ అండ్ కో చేసే గ్లోబల్ ప్రచారాన్ని ఎవరు నమ్మొద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రమ్మంటే రారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణ హక్కులు వదులుకోమని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. అయినా వారి యూట్యూబులతో వంకర మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో కమిషన్ వచ్చే పనులు మాత్రమే చేశారని.. అయినా ఆ ప్రాజెక్టులను తాము సరిచేస్తున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే నెల 16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభం అవుతోందని.. పారిపోకుండా రండి అన్ని అంశాలపై చర్చిద్దామని సవాల్ విసిరారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా రావాలని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ స్వార్థం వల్ల రాష్ట్రం 15ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆగ్రహించారు.

# నదుల అనుసంధానమే శ్రీరామరక్ష

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరోమారు స్పష్టం చేశారు. గోదావరి నుంచి సముద్రంలోకి వెళ్లే వృథాగా వరద జలాలను.. ఆయా ప్రాజెక్ట్‌లకు తరలిస్తామని పేర్కొన్నారు. గోదావరిపై ఎగువన తెలంగాణ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, దీనికి తాము అభ్యంతరం చెప్పలేదని ప్రస్తావించారు. రెండు తెలుగు రాష్ట్రాలకూ దీని వల్ల లాభం కలుగుతుందని ఉద్ఘాటించారు. పోలవరం - నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకి పొరుగు రాష్ట్రం అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. ప్రకృతిని ఆరాధించడం.. నీటిని పూజించే సంప్రదాయం మనదని సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరికి అఖండ హారతి ఇచ్చామని, కృష్ణాకు పవిత్ర హారతి ఇచ్చామని గుర్తు చేస్తూ.. నదులను పూజించడం సంప్రదాయంగా పెట్టుకున్నామని తెలిపారు. సాగునీటి రంగంపై సీఎం చంద్రబాబు శాసనసభలో మాట్లాడారు. గంగా- కావేరి అనుసంధానం కావాలనేది నా ప్రగాఢ ఆకాంక్ష అని చెప్పారు. ఏ పనైనా చిన్న ఆలోచనతోనే మొదలవుతుంది. గంగా-కావేరి అనుసంధానం సాధ్యాసాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయి. నదుల అనుసంధానం చేసి తెలుగుతల్లికి జలహారతి ఇచ్చే బాధ్యత మాది. నదుల అనుసంధానం వల్ల నీటి సమస్యలు తగ్గుతాయి. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ ఎన్డీయే లేదా తెదేపా హయాంలోనే జరిగాయి. పట్టిసీమ నుంచి 100 టీఎంసీలు కృష్ణాకు తీసుకొచ్చాం. వెలిగొండ ప్రాజెక్టుకు నేనే శంకుస్థాపన చేశా... నేనే పూర్తి చేస్తున్నా. ధవళేశ్వరం వద్ద బ్యారేజీ నిర్మాణం వల్ల కాటన్ దొరను ఇప్పటికీ గుర్తుపెట్టుకుంటున్నారు. గోదావరి జిల్లాల్లో కాటన్ దొర విగ్రహాలు పెట్టి పూజిస్తున్నారని చంద్రబాబు అన్నారు. 2047 విజన్‌లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రధానంగా నీటి భద్రతపైనే దృష్టి సారించిందని సీఎం వ్యాఖ్యానించారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించే బాధ్యత తమ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. గోదావరికి అఖండ హారతి, కృష్ణా నదికి పవిత్ర హారతి ఇవ్వడం ద్వారా జలాలను అత్యంత విలువైన వనరుగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

# వివాహ బంధంతో ఒక్కటైన విరోష్

సమాచారం . దీంతో ఈ జంటకు అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ పెళ్లి వేడుక రెండు సంస్కృతులు, సంప్రదాయాల కలయికగా జరుగుతోంది. ఉదయం విజయ్ వైపు నుంచి హిందూ సంప్రదాయ పద్ధతిలో వివాహం జరిగింది. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వేదికగా జరుగుతోన్న ఈ వివాహానికి ఇండస్ట్రీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ వివాహ సంబరాల్లో భాగంగా విజయ్ - రష్మిక 'విరోష్ ప్రీమియర్ లీగ్' పేరుతో సరదాగా ఓ చిన్న క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించినట్లు ఇన్‌స్టా వేదికగా పంచుకున్నారు. అలాగే బుధవారం హల్దీ వేడుకను నిర్వహించినట్లు విరోష్ జోడీ తెలియజేసింది. ఇక వీరి వివాహ విందును మార్చి 4న హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు.

## జూబ్లీహిల్స్ వెంకన్నకు పుష్పయాగం

### రెండు టన్నుల పూలతో విశేష అలంకరణ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పుష్పయాగ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో దివ్యమైన పుష్పసుగంధాలతో, భక్తి పారవశ్య వాతావరణంలో పుష్పయాగ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆలయంలో ఫిబ్రవరి 17 నుండి 25వ తేదీ వరకు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిసిన సంగతి తెలిసిందే. నిత్యకైంకర్యాలు, బ్రహ్మోత్సవాల సందర్భంగా అర్చకులు, పరిచారకులు, అధికారులు, భక్తులవల్ల తెలియకుండానే ఏవైనా లోపాలు సంభవించి ఉంటే, వాటి నివృత్తి కోసం పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ఉదయం 5.00 గంటల నుండి 6.30 గంటల వరకు యాగశాలలో వేదపండితులు వైదిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉదయం 9.00 నుండి 11.00 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనం వంటి దివ్య ద్రవ్యాలతో అభిషేకం చేసి స్వామివారిని శోభాయమానంగా అలంకరించారు.

మధ్యాహ్నం 3.00 నుండి 5.00 గంటల వరకు పుష్పయాగం కన్నులపండువగా జరిగింది. 12 రకాల పుష్పాలు, 6 రకాల పవిత్ర ఆకులతో స్వామివారికి పుష్పసమర్పణలు నిర్వహించారు అర్చకులు. చామంతి, రోజా, గన్నేరు, సంపంగి, మ్లలె, కనకాంబరం, తామర, కలువ, మాను సంపంగి తదితర పుష్పాలతో పాటు తులసి, దవనం, మరువం, బిల్వం, పన్నీరాకు వంటి ఆకులను వినియోగించారు. ఈ మహోత్సవం కోసం సుమారు 2 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా సమర్పించినట్లు తెలిపారు ఆలయ అధికారులు. బెంగళూరు నుండి ప్రత్యేకంగా పుష్పాలు తెప్పించినట్లు తెలిపారు.

## విహెచ్, జెట్టిలకు రాజ్యసభ ఇవ్వాలి

### ఆ ఇద్దరి సభ్యతంవాలపై ఆలోచన చేయాలని.. ఖర్గేను కలిసి కోరిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(ఆర్ఎన్ఎ): తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి ఇవ్వాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఖర్గేతో ఆయన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కూడా ఈ విషయంపై మాట్లాడానని, వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి రాజ్యసభ ఇవ్వాలని కోరానని అన్నారు. ఇదే విషయంపై రాహుల్ గాంధీని, మల్లికార్జున్ ఖర్గేని కలవడానికి ఢిల్లీకి వచ్చానని తెలిపారు. రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన



బిజీగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వి. హనుమంతరావు. జెట్టి కుసుమ కుమార్‌లకు రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని కోరానని తెలిపారు. జెట్టి కుసుమ కుమార్.. యూత్ కాంగ్రెస్ లీడర్‌గా, స్టూడెంట్ లీడర్‌గా.. కమ్మ సామాజిక వర్గం నుంచి ఉన్నారని ప్రస్తావించారు. జెట్టి కుసుమ కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటర్స్ అని, వాళ్ల కుటుంబం నుంచి అంతా కాంగ్రెస్‌లోనే ఉన్నారని గుర్తుచేశారు. హనుమంతరావు తెలంగాణలో అనేక మంది ముఖ్యమంత్రులతో పని చేశారని వెల్లడించారు. మూడుసార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారని చెప్పుకొచ్చారు. ఆయనకు రాజీవ్ గాంధీ , సోనియాగాంధీ అవకాశాలు ఇచ్చారని తెలిపారు. వి.హనుమంతరావు చురుకైన వ్యక్తి అని, ఆయనకు మరోసారి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని ఖర్గేను కోరానని అన్నారు. కమిటీలో చర్చిస్తామని ఖర్గే హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## పరీక్షకేంద్రాలను పరిశీలించిన ఎస్పీ డి. జానకి

### ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలి

**మహబూబ్‌నగర్ ,క్రైమ్ మిర్రర్:** జిల్లాలో జరుగుతున్న పరీక్షకేంద్రాలను గురువారం జిల్లా ఎస్పీ డి. జానకి సందర్శించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్‌టౌన్‌లోని ప్రభుత్వ బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్నటువంటి పోలీసు బందోబస్తు, భద్రత ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంత వాతావరణం, పారదర్శకంగా, ఎలాంటి సంఘటనలు లేకుండా పరీక్షలు జరిగేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్ర పరిసర ప్రాంతాలలో 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. మొబైల్‌ఫోన్‌లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం కఠిన నిబందనలు పాటించేలా పర్యవేక్షించాలని కోరారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకునేలా సహకరించాలని తెలిపారు. . ఈ కార్యక్రమంలో సంబంధిత సర్కిల్ ఇన్స్‌పెక్టర్, స్టేషన్ హౌజ్ ఆఫీసర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

### భద్రతా ఏర్పాట్ల పరిశీలన

### రామగుండం సీపీ అంబర్ కిషోర్‌ఝూ

**రామగుండం, క్రైమ్ మిర్రర్:** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు కొనసాగుతున్నాయి. కాగా గురువారం మంచిర్యాల పట్టణం లోని పలు పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాల నిఘాను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద సిబ్బంది బందోబస్త్, పెట్రోలింగ్ చేస్తూ పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో పోలీసు శాఖ సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీపీ వెంట ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మంచిర్యాల పట్టణ ఇన్స్‌పెక్టర్ ప్రమోదరావు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ , సిబ్బంది ఉన్నారు.

## అప్పుడు అన్న..ఇప్పుడు చెల్లి

### స్కూల్‌లో గుండెపోటుతో బాలిక మృతి

**జయపుర, (క్రైమ్ మిర్రర్):** తొమ్మిదేళ్ల బాలిక స్కూల్‌లో ఆడుకుంటూ కార్డియాక్ అరెస్ట్‌తో కుప్పకూలి పోయింది. రాజస్థాన్‌లో ఈ విషాదకర ఘటన చోటు చేసుకుంది. కార్డియాక్ అరెస్ట్ కారణంగానే ఆ బాలిక చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మరో విషాదకర విషయం ఏంటంటే.. ఆ బాలిక అన్న కూడా కొన్ని నెలల కిందట కార్డియాక్ అరెస్ట్ కారణంగానే ప్రాణాలు కోల్పోయాడు. రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాకు చెందిన రాజేంద్ర బపేడియా అనే వ్యక్తి తొమ్మిదేళ్ల కూతురు దివ్య స్థానికంగా ఉన్న ఓ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఐదో తరగతి చదువుతోంది. ఈనెల 23వ తేదీన ఎప్పటిలాగానే దివ్య స్కూల్‌కు వచ్చింది. ఉదయం ప్రేయర్ సమయానికి ముందు తోటి పిల్లలతో కలిసి స్కూల్ గ్రౌండ్‌లో ఆడుకుంది. ఆ సమయంలో ఉన్నట్టుండి దివ్య కుప్పకూలిపోయింది. పాఠశాల సిబ్బంది వెంటనే ఆ బాలికను హాస్పిటల్‌కు తరలించారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లే సమయానికే ఆ బాలిక ప్రాణాలు కోల్పోయింది . బాలిక శరీరంపై ఎలాంటి గాయాలూ లేవు. దీంతో ఆ బాలిక కార్డియాక్ అరెస్ట్ కారణంగానే చనిపోయి ఉంటుందని వైద్యులు తెలిపారు. దివ్య అన్న అభిషేక్ కూడా కొన్ని నెలల కిందట ఇంట్లో ఆడుకుంటూ కుప్పకూలిపోయాడు. హాస్పిటల్‌కు తీసుకెళ్లే సరికే ప్రాణాలు కోల్పోయాడు. తాజాగా దివ్య కూడా అదే తరహాలో ప్రాణాలు కోల్పోయింది. నెలల వ్యవధిలోనే రాజేంద్ర కుటుంబం ఇద్దరు పిల్లలనూ కోల్పోవడం విషాదకరం.

## కట్టుదిట్టంగా వాహన తనిఖీలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 'విజిబుల్ పోలీసింగ్'ను ముమ్మరం చేస్తూ.. గల్లీ గల్లీలో గస్తీ పెంచారు. ఇందులో భాగంగా బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి పర్యవేక్షణలో బాలానగర్, అల్లాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గురువారం ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద కదలికలపై నిశితంగా దృష్టి సారించిన పోలీసులు.. వాహనదారులకు నిబంధనలపై అవగాహన కల్పించారు. బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజు ఆధ్వర్యంలో గురుమూర్తినగర్ ప్రధాన రహదారి వద్ద తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల లైసెన్సులు, వాహన పత్రాలను పరిశీలించడంతో పాటు పెండింగ్ చలానాలు ఉన్న వాహనాలను గుర్తించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాలను వాహనదారులకు వివరించారు. అటు అల్లాపూర్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి నేతృత్వంలో విష్ణు విస్తారా రోడ్డులో ముమ్మరంగా తనిఖీలు జరిగాయి. అనుమానిత వ్యక్తులను విచారించడంతో పాటు వాహనాల కదలికలపై నిఘా ఉంచారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

## భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు



భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉండాలని సూచించారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌పైన సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి , విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా , కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని మార్గనిర్దేశం చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లో తప్పనిసరిగా పాలు అందజేయాలని నిర్దేశిరచారు. ఇందుకోసం విజయా డైరీ నుంచి పాలు సేకరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీని వినియోగించాలని దిశానిర్దేశర చేశారు. కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కొక మండలంలో ఆరుట్ల స్కూల్ తరహాలో ట్రాన్స్‌పోర్ట్‌తో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ కోసం ఎలక్ట్రికల్ బస్సుల ఏర్పాటు పైన అధ్యాయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్స్‌లో నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు రికవరీ చేసేలా నిబంధన విధించాలని హుకుం జారీ చేశారు. ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సంబంధించి రికమండేషన్స్‌ని ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## పల్టీలు కొట్టు రిజర్వాయర్‌లోకి దూసుకెళ్లిన కారు

**జనగామ, (క్రైమ్ మిర్రర్):** జనగామ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. స్టేషన్ ఘన్ పూర్ లో స్విఫ్ట్ కారు పల్టీలు కొట్టి రిజర్వాయర్ లోకి దూసుకెళ్లింది . గురువారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. జనగామ జిల్లా చిల్పూరు మండలం దేశాయి తాండా దగ్గర ఘోర ప్రమాదం జరిగింది. స్టేషన్ ఘన్ పూర్ నుంచి దేశాయి తండాకు స్విఫ్ట్ కారు వెళ్తుండగా పల్టీలు కొట్టి రిజర్వాయర్ లోకి దూసుకెళ్లింది . ఈ ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలవ్వగా.. డ్రైవర్ గల్లంతైనట్లు తెలుస్తోంది. గాయాలతో బయటపడ్డ దారావత్ చరణ్ ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. డ్రైవింగ్ చేస్తున్న భూక్యా పవన్ ఆచూకీ దొరకలేదని తెలిపారు

## వ్యవసాయాధికారి సస్పెన్షన్

**పెద్దపల్లి, (క్రైమ్ మిర్రర్):** పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కే.అలివేణిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 24వ తేదీన ఏసీబీ అధికారులు జరిపిన ఆకస్మిక తనిఖీల నేపథ్యంలోనే ఆమెను సస్పెండ్ చేసినట్లుగా చర్చ జరుగుతోంది. కొన్నేళ్లుగా వ్యవసాయ శాఖ అధికారుల మధ్య ఆధిపత్య పోరు కారణంగా సమన్వయం లోపించింది. ఈ క్రమంలోనే వ్యవసాయ అధికారులకు సంబంధించి ఒకదాని తర్వాత మరో సంఘటనలు బయటకొస్తున్నాయని పెద్దపల్లిలో చర్చ నడుస్తోంది. గత వారం రోజులుగా అధికారుల మధ్య జరుగుతున్న వివిధ రకాల పర్యావసానాలే మండల వ్యవసాయ శాఖ కార్యాలయంపై ఏసీబీ తనిఖీలకు దారి తీసిందని.. అందులో వెలుగు చూసిన విషయాల ఆధారంగానే క్రమశిక్షణ చర్యలు కొనసాగుతున్నాయని సమాచారం. ఏసీబీ విచారణ పూర్తయ్యే వరకు ఆమె సస్పెన్షన్ అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆదేశించారు.

## రెండోపెళ్లి కోసం దారుణం

### నిండుగర్భిణిని హత్య చేసిన భర్త

**నిజామాబాద్, (క్రైమ్ మిర్రర్):** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం గన్నారంలో దారుణం జరిగింది. నిండు గర్భిణీని గొంతు నులిమి చంపాడు భర్త. ఈ నెల 22వ తేదీ రాత్రి నిద్రిస్తున్న భార్య సుమలతను చంపాడు భర్త నాగేష్. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భార్యను చంపి రెండో పెళ్లి చేసుకోవాలని నాగేష్ ఈ దారుణానికి పాల్పడ్డాడు. నిపోయాక సహజ మరణంగా చిత్రీకరించే యత్నం చేశాడు. అల్లుడు ప్రవర్తనపై అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది సుమలత తల్లి. ఈ మేరకు పోలీసులు నాగేష్?ను అదుపులోకి తీసుకుని తమదైన శైలీలో విచారించారు. పోలీసుల విచారణలో తానే చంపినట్లు ఒప్పుకున్నాడు నాగేష్. ఈ మేరకు నాగేష్?పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


## కెసిఆర్ వల్లనే తెలంగాణ అప్పులపాలు: వివేక్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కేసీఆర్ నిర్ణయాల వల్లే తెలంగాణ అప్పుల పాలైందని.. కమిషన్ల కోసమే ఆయన ప్రాజెక్టులు కట్టారని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో బీఆర్ఎస్ లక్ష కోట్ల అవినీతికి పాల్పడిందన్నారు. రూ.లక్షా 75 వేల కోట్లు కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం ఖర్చు చేశారని.. కానీ నాలుగేండ్లకే ఆ ప్రాజెక్ట్ కుప్పకూలిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వల్ల తెలంగాణ ప్రజలపై మోయలేని భారం పడిందన్నారు. పదేండ్లలో బీఆర్ఎస్ పార్టీ ఆస్తులు, సొంత ఆస్తులు పెంచుకుందని అన్నారు.


GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# దూసుకు వస్తున్న ఎఐ..అప్రమత్తతే ముఖ్యం !



భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశర చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే ఉన్నాం. అనేకమంది మేధావులు మనచెంత ఉన్నారు. ఎఐ కి సంబంధించిన అనేక విషయాలను అంతర్జాతీయంగా గుర్తించిన నిపుణులు మనవాళ్లలో ఉన్నారు. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే అవుతుంది. సవాళ్లను గుర్తించి, అందుకు సమాధానాలను వెతుక్కునే సమయమిది. ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడుతుందని అంటున్నారు. 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఎఐ సదస్సులో ఇదే విషయం చెప్పారు. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది. ఏఐ కేంద్రంగా ఇండియా మారుతోంది. ఏఐ అనేది ఓ పరివర్తన శక్తి. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది. ఏఐ అనేది యువత, భారత్‌కు కొత్త విశ్వాసం, ఆస్తిగా ఉంది. తొలినాళ్లలో ఏఐపై అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐని యువత ప్రయోజనకరంగా ఉపయోగిస్తోంది. వివిధ రంగాల సమస్యలకు ఏఐ పరిష్కారం చూపుతోందని మోదీ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. మన దేశంలో ఈ రంగ అభివృద్ధి కోసం ఇప్పుడిప్పుడే పరిశోధనలు మొదలయ్యాయి. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను రూపొందించాల్సి ఉంది. దేశంలో ఉన్న యువశక్తిని సమర్థవంతంగా వినియోగం చుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. అన్నింటికి మించి నిరుద్యోగానికి సవాల్‌గా మారిన ఐఎని ఎలా అధిగమించాలన్న దానిపై ప్రయత్నాలు జరగాలి.

ఎఐ దుష్ఫలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా ప్రధానంగా దుష్ఫలితాలను చర్చించాలి. ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది.

ఎడిటోరియల్

# మారేది లేదంటున్న కొలికపూడి



**కొలికపూడి తరచూ కాంట్రవర్సీకి కేరాఫ్ అవుతూ..పార్టీకి, క్యాడర్‌కు తలనొప్పిగా మారారన్న చర్చ జరుగుతోంది. వివాదాలే ఆయనను వెతుక్కుంటూ వస్తున్నాయో లేక ఆయనే కాంట్రవర్సీకి తెరలేపుతున్నారో తెలియదు కానీ..ఎమ్మెల్యే కొలికపూడి తీరు ఎప్పుడూ హాట్ టాపిక్ ఉంటోంది. పార్టీ తరఫున బలమైన వాయిస్ వినిపించి..అధికారంలోకి వచ్చాక ఆయనే సమస్యగా మారారన్న టాక్ వినిపిస్తోంది. అధికార పార్టీలో ఉండి..స్వపక్షంలో విపక్షంలా సొంత ఎజెండాతో, తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఎప్పుడూ ఏదో ఒక వివాదానికి తెరలేపుతూ తాను చిక్కుల్లో పడటమే కాదు..పార్టీని కూడా ఇరకాటంలో పడేస్తున్నారు.**

ఎంపీ కేశినేని చిన్నితో వివాదం..వాట్సప్ స్టేటస్‌లతో రచ్చరచ్చ చేశారు. టీడీపీ పెద్దలు పలుసార్లు ఆయనను పిలిచి మాట్లాడారు. అధిష్టానం సీరియస్ కావడంతో అప్పుడప్పుడు సైలెంట్ అవుతున్నారు. తనకేం తెలియదు..ఏ కాంట్రవర్సీతో ఏ సంబంధం లేదన్నట్లుగా బిహేవ్ చేస్తున్నారు. సడెన్‌గా మళ్లీ ఏదో ఒక వాట్సప్ పోస్ట్, స్టేటస్‌తో వార్తల్లో నిలుస్తున్నారు కొలికపూడి.పరోక్షంగా ప్రభుత్వ పనితీరును విమర్శిస్తున్నట్లు వాట్సప్ స్టేటస్ పెట్టిన ఎమ్మెల్యే కొలికపూడి అధిష్టానం నుంచి చీవాట్లు తిన్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు పల్లె కన్నీరు పెడుతోంది అంటూ కొలికపూడి పెట్టిన పోస్టు కలకలం రేపింది. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ప్రభుత్వ పాలనను విమర్శించేలా పోస్టులు పెట్టి అధిష్టానం ఆగ్రహానికి గురయ్యారు ఎమ్మెల్యే.అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజు కొలికపూడిని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో మందలించినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయమై సీఎం సీరియస్‌గా ఉన్నారని, ఇకపైనా ఇలాగే వ్యవహరిస్తే ఎమ్మెల్యేగా గుర్తించడం కూడా మానేస్తామంటూ తేల్చి చెప్పారంటూ ప్రచారం జరిగింది. ఇది జరిగిన రెండు రోజులుకు మంత్రి నారా లోకేశ్ శాసనసభ్యులకు ఇచ్చిన విందులో కొలికపూడి కనిపించారు. దీంతో అధిష్టానంతో ఆయనకు సఖ్యత కుదిరిందనే అభిప్రాయం వ్యక్తమైంది.లేటెస్ట్‌గా కొలికపూడి పెట్టిన పోస్టు మరోసారి చర్చకు దారితీసింది. ఎప్పుడూ విలక్షణంగా పనిచేసే క్రమంలో వివాదాల్లో చిక్కుకుంటున్న ఎమ్మెల్యే కొలికపూడి ఈ సారి అత్యంత జాగ్రత్తగా వాట్సప్ పోస్టు రాశారు. అయితే ఆయన తన వాట్సప్ పోస్టులో వైసీపీ పార్టీ పేరు ప్రస్తావించడం తీవ్ర చర్చకు దారితీసింది.సీఎం చంద్రబాబు డైరెక్షన్స్ ప్రకారం బడ్జెట్‌పై సలహాలు సూచనల కోసం నియోజకవర్గంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని పెట్టాలని భావించిన ఎమ్మెల్యే..ఆ సమావేశానికి వైసీపీతో పాటు ఇతర పార్టీలను ఆహ్వానించారు. మిగతా కూటమి ఎమ్మెల్యేలకు భిన్నంగా కొలికపూడి వ్యవహరించడం చర్చనీయాంశం అయింది. ఈ విషయంపై పార్టీ అధిష్టానం నిలదీస్తే, తనకు రాజకీయంగా అనుభవం లేదని, ఎలా నడుచుకోవాలో మార్గనిర్దేశం చేయాలని సీనియర్లు తనకు సహకరించాలని కొలికపూడి కోరినట్లు వార్తలు వచ్చాయి.అయితే కొలికపూడి సహజ శైలినే ఆయనను కాంట్రవర్సీల్లోకి లాగుతుందన్న చర్చ జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో తనకు టికెట్ దక్కదేమోనన్న అసంతృప్తి ఒకటి అయితే..తన ఎజెండా ప్రకారం పనిచేసుకుంటూ పోవడమే కొలికపూడిని కాంట్రవర్సీల్లో పడేస్తుందని అంటున్నారు. గతంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల కోసం శిక్షణ, మార్గ దర్శకత్వం అందించిన ఆయన..ఆ తర్వాత ప్రజా ఉద్యమాల్లో పనిచేశారు. అమరావతి రైతుల పక్షాన గళమెత్తి నిత్యం టీవీ డిబేట్లలో కూర్చొని పాపులర్ అయిపోయారు.కానీ ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ఉన్న పాపులారిటీ పోయేలా బిహేవ్ చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు..పైగా ప్రజా ఉద్యమాల్లో ఉన్నప్పుడు సమస్యలపై ఎలా గళమెత్తినా నడుస్తుంది. కానీ అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ఏ నెగెటివ్ కామెంట్ చేసినా అది ప్రభుత్వానికి, సీఎంకు బ్యాడ్‌నేమ్‌ను తెచ్చి పెడుతుందని అంటున్నారు. అందుకే పబ్లిక్ వాయిస్‌గా సక్సెస్ అయిన కొలికపూడి..పొలిటీషియన్‌గా నిలదొక్కుకోలేకపోతున్నారన్న టాక్ వినిపిస్తుంది.ఏదైనా ఘాటుగా మాట్లాడటం ఆయన స్టైల్. పైగా పార్టీ అంతర్గత సమావేశాల్లో మాట్లాడాల్సిన అంశాలను బహిరంగ సభల్లో ప్రస్తావించి..పార్టీ కంటే తానే సుప్రీం అన్నట్లుగా కొలికపూడి వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఇప్పటికే లోకేశ్‌తో భేటీ అయి సఖ్యతతో ఉన్నట్లు కనిపించిన కొలికపూడిని..పూర్తిగా దారిలోకి తీసుకురావాలని కోరుతున్నారట తిరువూరు టీడీపీ నేతలు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఔట్‌రైట్‌గా పార్టీ లైన్‌లోకి వస్తారో.? లేక యథావిధిగా తన స్టైల్‌నే ఫాలో అవుతారో వేచి చూడాలి.

## విటమిన్ బి7 ఉండే ఈ ఆహారాలను తీసుకోండి.. ఆరోగ్యంగా ఉండండి..

మెరిసే, అందమైన, ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. దీని కోసం ఎన్నో రకాల ప్రయత్నాలు కూడా చేస్తూ ఉంటారు. ఖరీదైన నూనెలను, సీరమ్ లను వాడడం, హెయిర్ ప్యాక్ లను వాడడం వంటివి కూడా చేస్తూ ఉంటారు. అయినప్పటికీ చాలా మంది వారు కోరుకున్న జుట్టును పొందలేకపోతున్నారు. జుట్టు అందంగా, ఆరోగ్యవంతంగా ఉండాలంటే హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడడంతో పాటు పోషకాహారాన్ని తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. జుట్టు పెరుగుదలకు విటమిన్ బి7 ఎంతో అవసరం. దీనిని బయోటిన్ అని కూడా పిలుస్తారు. జుట్టు, చర్మం, గోళ్ల ఆరోగ్యానికి ఈ విటమిన్ ఎంతో అవసరం. శరీరానికి విటమిన్ బి7 తగినంత అందినప్పుడు మాత్రమే జుట్టు ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. జుట్టు ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు జుట్టు సమస్యలు ఎక్కువగా ఉన్నవారు బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. కనుక బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహరాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాల్లో గుడ్డు కూడా ఒకటి. ఇది జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. గుడ్డును ఉడికించి తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. బాదంపప్పులో కూడా బయోటిన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన కొవ్వులు అంది జుట్టు మెరుస్తుంది. చిలగడదుంపలను తీసుకోవడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీనిలో బయోటిన్ తో పాటు బీటాకెరోటీన్ సమృద్ధిగా ఉంటుంది. వీటిని తినడం వల్ల తలచర్మ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఆహారంలో భాగంగా పాలకూరను తీసుకోవడం వల్ల అందమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. పాలకూరను తీసుకోవడం వల్ల బయోటిన్ తో పాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవి జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. సాల్మన్ చేపలను తీసుకోవడం వల్ల జుట్టు అందంతో పాటు ఆరోగ్యం కూడా పెరుగుతుంది. వీటిలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు తల చర్మాన్ని తేమగా ఉంచడంతో పాటు జుట్టు మెరిసేలా చేస్తాయి. పొద్దు తిరుగుడు గింజలు కూడా జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో సహాయపడతాయి. వీటిలో బయోటిన్ తో పాటు విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇవి రెండు కూడా జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి.

# ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు !

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్‌ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్‌ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణఌలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి.

## కుమ్మేర మల్లన్న జాతరలో బీసీల పై దాడి చేసి, పసికందును హత్య చేసిన

# అగ్రకుల రెడ్డి దొరలను కఠినంగా శిక్షించాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో కులహత్య సిగ్గుచేటు**

**అగ్రకులశీ, అధికార పార్టీ నాయకుడు అని పట్టించుకోని పోలీసులు**

**న్యాయ విచారణ కోసం ప్రత్యేక కోర్ట్ ని ఏర్పాటు చేయాలి**

**ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు బేజాడి వినోద డిమాండ్**



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 26:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా బేజాడి వినోద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రశీ,నాగర్కర్నూల్ జిల్లా తాండూర్ మండలం కుమ్మేర మల్లన్న జాతరలో చాకలి కుటుంబంపై మరియు ఐదు నెలల పసికందును కాళ్ళతో తన్ని, గొంతునులిమి చంపడం చాలా దారుణం అని సభ్య సమాజం తలదించుకునే సంఘటన అని అగ్రకుల రెడ్డి దొరను ఇప్పటికి హంతకులను పట్టుకొకపోవడం, హంతకులకే పోలీస్ లు కొమ్ముకాయడం చాలా బాధాకరం అని ప్రగతిశీల మహిళా సంఘం బేజాడు వినోద అన్నారు. దైవ దర్శనం కోసం వచ్చిన చాకలి కుటుంబం, దర్శనం టికెట్ ఎందుకు తీసుకోవాలి, మా దగ్గర డబ్బులు లేవని, మేము బయటి నుండి దర్శనం చేసుకుంటామని చెప్పిన వినకుండా, దొర అహంకారంతో మహిళను అసభ్యపదజాలంతో దుశించి, మహిళను,మహిళా భర్తను గదిలో బందించి, కులం పేరుతో దుశించి గోడ్డును భాదినట్టుగా బాధారని,చివరికి ఐదు నెలల పసికందును అనే మానవత్వం లేకుండా చంపివేశారని, సంఘటన జరిగి నేటికీ ఐదు రోజులు అయినప్పటికీ నిందుతులని అరెస్ట్ చేయకుండా, హంతకులకే స్థానిక ఎమ్మెల్యేలు మద్దతూ ఇస్తున్నారని,ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే హంతకులని అరెస్ట్ చేసి, న్యాయవిచారణ వేగంగా జరపాలని, పాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేయాలనీ, బాధితుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో చిన్నారి విద్యార్థులు పాల్గొన్నారు.





## దొడ్లపహాడ్‌లో మాంత్రికుడి మోసాలు?

**లక్షల రూపాయలు దండుకున్నాడన్న ఆరోపణలు..**

**రంగారెడ్డి జిల్లా (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:)** మాడ్గుల మండలం దొడ్లపహాడ్ గ్రామంలో మాంత్రికుడిగా ప్రచారం చేసుకుంటున్న వ్యక్తిపై తీవ్ర ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. నిత్యం అమాయక ప్రజలను టార్గెట్ చేస్తూ పూజలు, క్రతువులు, సమస్యల పరిష్కారం పేరుతో లక్షల రూపాయలు వసూలు చేశాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో తన ఇల్లు గుడిలా నిర్మించుకుని ఆధ్యాత్మిక వాతావరణం సృష్టించి ప్రజల్లో నమ్మకం కలిగిస్తున్నాడని స్థానికులు చెబుతున్నారు. అనారోగ్యం, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తొలగిస్తానని హామీలు ఇచ్చి డబ్బులు తీసుకున్నట్లు సమాచారం. ఇంకా, గ్రామాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలన్న ఉద్దేశంతో ప్రజల్లో భయం, భక్తి మేళవించిన వాతావరణం సృష్టిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అతని ఇంటి పక్కల నివసించే వారు కూడా భయబ్రాంతులకు గురవుతూ బహిరంగంగా మాట్లాడటానికి వెనుకంజ వేస్తున్నారని తెలుస్తోంది. ఆ వ్యక్తి ప్రధానంగా తూర్కాయంజల్ ప్రాంతంలో నివసిస్తాడని, అక్కడి నుంచి గ్రామానికి వచ్చి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని సమాచారం. గ్రామ పెద్దలు, కొంతమంది యువకులు కలిసి అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలిసింది. అధికారులు స్పందించి నిజానిజాలు వెలికితీసి, ఎలాంటి మోసపూరిత చర్యలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## మరణించిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గంగారం రమేష్ మాతృమూర్తి గంగారం బుచ్చమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని కలసి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, రేపాక ప్రదీప్ రెడ్డి,బీ ఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి,బీ ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత



**వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలి**

**ముందుస్తు జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు**

**నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్**

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** వాహన దారులు వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలి అని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ తెలిపారు. అరైవ్ -అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా నేరేడుచర్ల మండల పరిధి హుజూర్నగర్ - మిర్యాలగూడ రహదారిపై వాహనాలు తనిఖీలు నిర్వహించి వాహనదారులకు స్థానిక ప్రజలకు రోడ్డు నియమాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ముందస్తు జాగ్రత్తలు పాటించడం వల్లనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అని తెలిపారు. తప్పుడు మార్గంలో వాహనాలు నడపకూడదు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ప్రతి వాహనానికి అన్ని రకాల అనుమతి పత్రాలు కలిగి ఉండాలని లైసెన్స్ ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రజక కులానికి చెందిన 2నెల మౌనిక కూతురు ప్రాణాలను బలిగొన్న అగ్ర కులాల వ్యక్తులను కఠినంగా శిక్షించాలి



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఏం)మండలం పల్లెపహాడ్ గ్రామం నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మర గ్రామం మల్లన్న జాతరలో రజక కులానికి చెందిన మౌనిక 2 నెలల కూతురుని ప్రాణాలను బలిగోన్న అగ్రకుల వ్యక్తులను తక్షణమే చట్టపరంగా కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ బుధవారం రోజున రాత్రి పల్లెపహాడ్ చౌరస్తా దగ్గర యువకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గజ్జెల్లి మహేష్ మాట్లాడుతూ బీసీ దళిత బలహీన వర్గాలపైన విపరీతంగా దాడులు దౌర్జన్యాలు పెరగడానికి కారణం ఈ సంఘటనే పరాకాష్ట. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పసిపాప ప్రాణాలు బలిగోన్న దుర్మార్గులపై కఠిన చర్యలు చేపట్టే విధంగా పోలీస్ శాఖను ఆదేశించాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో రేహాన్సు ఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గోవర్ధన్, మాజీ వార్డ్ మెంబెర్ గజ్జెల్లి పర్శరాములు, పోకల ఉపేందర్,చెన్నూరు రాజు, బోడపట్ల సురేందర్ రెడ్డి,గజ్జెల్లి యాదగిరి, సుంకరి నవీన్, కాలే సురేష్, కొత్తపెల్లి సాయి, అల్లం చెట్టి తేజ,గజ్జెల్లి కుమార్, అల్లం చెట్టి కిష్టయ్య,ఆకుల సత్తయ్య, ఆకుల పరమేష్, జంపాల మచ్చగిరి,తదితరులు పాల్గొన్నారు.



## మామడలో భారీ అగ్నిప్రమాదం..కాలి బూడిదైన జీవితకాలపు సంపాదన..!

**ఫ్రిడ్జ్ పేలి ఇంటికి నిప్పంటుకున్న వైనం.. ప్రాణనష్టం తప్పినా తీవ్ర ఆస్తి నష్టం**

**కులమతాలకు అతీతంగా స్థానికుల సాహసం.. ఆపద్బాంధవులుగా మారిన వైనం**

**నిర్మల్,ఫిబ్రవరి 26 (క్రైమ్ మిర్రర్ ) :**–నిర్మల్ మండల కేంద్రంలో గురువారం ఊహించని విషాదం చోటుచేసుకుంది. స్థానిక గ్రామానికి చెందిన రేణి రవీందర్ ఇంట్లో ఫ్రిడ్జ్ ఒక్కసారిగా పేలడంతో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఇంట్లో నుంచి దట్టమైన పొగలు రావడం గమనించిన స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటన జరిగిన సమయంలో అదృష్టవశాత్తు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు, దీనివల్ల పెను ప్రాణనష్టం తప్పింది. కానీ, ఈ ప్రమాదంలో రవీందర్ కుటుంబం కోలుకోలేని విధంగా నష్టపోయింది. సొంతంగా కొత్త ఇల్లు నిర్మించుకుందామని ఎన్నో ఏళ్లుగా రేయింబవళ్లు కష్టపడి కూడబెట్టుకున్న సుమారు ఐదు లక్షల రూపాయల నగదు అగ్నికి ఆహుతైంది. వాటితో పాటు కుటుంబానికి చెందిన రెండు తులాలకు పైగా బంగారు ఆభరణాలు, పలు కీలకమైన ఆస్తి పత్రాలు, ఇతర ధ్రువపత్రాలు, ఇంటి సామాగ్రి పూర్తిగా మంటల్లో కాలి బూడిదయ్యాయి. మరోవైపు ఆపద సమయంలో స్థానికులు చూపిన చొరవ అందరికీ ఆదర్శంగా నిలిచింది. మంటలు అంటుకున్న వెంటనే చుట్టుపక్కల వారు అప్రమత్తమయ్యారు. కులమతాల తేడాలను పక్కనపెట్టి స్థానికులంతా ఒక్కటై మంటలను ఆర్పేందుకు శ్రమించారు. తమ పక్క ఇళ్లలోని నీటి పైపుల ద్వారా మంటలపై నీళ్లు చల్లి, అవి చుట్టుపక్కల ఇళ్లకు మరింతగా వ్యాపించకుండా సాహసోపేతంగా అదుపు చేశారు. స్థానికులు చూపిన ఈ సమయస్ఫూర్తి, గొప్ప మానవత్వం వల్ల మరింత ఆస్తి నష్టం తప్పింది. అయితే, తమ కళ్లెదుటే జీవితకాలపు సంపాదన అంతా కాలిపోవడంతో రవీందర్ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తీరు అక్కడున్న వారిని తీవ్రంగా కలచివేసింది. కట్టుబట్టలతో మిగిలిన ఆ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# పసిపాపను హత్య చేసిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని కఠినంగా శిక్షించాలి

## రజక సహకార సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళీకృష్ణ

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 26:** నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెరలో మల్లికార్జున స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా, రజక కులానికి చెందిన రెండు నెలల పసిపాప బేబీ మౌనికను కాలుతో తన్ని హత్య చేసిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ తో పాటు మరో ఏడుగురు రెడ్డి వర్గానికి చెందిన వారిని కఠినంగా శిక్షించాలని రజక సహకార సంఘం అధ్యక్షుడు ఎలిమినేటి మురళీకృష్ణ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని రజక సహకార సంఘం భవనంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రజక సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి బుచ్చయ్య మాట్లాడుతూ, పసిపాప మృతికి కారకులైన ఏ పార్టీకి చెందిన వారైనా సరే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని హత్య నేరం కింద కేసులు నమోదు చేసి ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి దోషులను శిక్షించడంతోపాటు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన



కార్యదర్శి పైల్ల ప్రశాంత్, మాజీ అధ్యక్షులు వెలిమెకన్నె సత్యనారాయణ,రజక వృత్తిదారుల సంఘం జిల్లా సలహాదారులు ఎలిమినేటి నగేష్,సీనియర్ నాయకులు ఎలిమినేటి ఎలంధర్,రజక సంఘం నాయకులు స్వామి, వెంకటేష్, శ్రీను, యాదయ్య, శంకరయ్య, కనకయ్య,కిష్టయ్య, మచ్చగిరి, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 26::** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతి.2015 బ్యాచ్ కీ చెందిన ఐఏఎస్ అధికారి అనురాగ్ జయంతి తెలంగాణ ప్రభుత్వం బుధవారం చేపట్టిన బదిలీల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా నియామకమై గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఆయన జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కమీషనర్ గా విధులు నిర్వహించి బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఇక్కడ ఇప్పటి వరకు కలెక్టర్ గా విధులు నిర్వర్తించిన హనుమంతరావు దేవాదాయ శాఖ డైరెక్టర్ గా బదిలీపై వెళ్ళారు. బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ అనురాగ్ జయంతి కి కలెక్టరేట్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## వీధికుక్కల దాడిలో కొమిరే వెంకన్నకి చెందిన 13గొర్రెలు మృతి



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామం మధిర రేగులకుంటలో వీధి కుక్కల దాడిలో కొమిరే వెంకన్నకి చెందిన 13 గొర్రెలు మృతి సుమారు లక్ష రూపాయలు నష్టం జరిగినట్లుగా గ్రామస్తులు తెలిపారు. పేదరికంతో ఉన్న వెంకన్నను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భువనగిరి మున్సిపాలిటి చైర్మన్, వైస్ చైర్మన్ ల పదవి బాధ్యతల కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కుంభం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 26:** భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ గా మరియు వైస్ చైర్మన్ గా బాధ్యతల స్వీకరణ కార్యమానికి హజరై మునిసిపల్ చైర్మన్ తంగళ్ల పల్లి శ్రీవాణి - రవి కుమార్ ,వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల - వెంకటేశ్ లనీ సన్మానించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,కుంభం కీర్తి రెడ్డి ,కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు బీబీనగర్ మాజీ ఎంపిపిడమాజీ జడ్పీటిసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు పాల్గొని శాలువాలతో సన్మానించారు.



బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకి ఆలేరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో

## ఏర్పాటు చేసిన సన్మానసభ



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్స్ లో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మానసభ కార్యక్రమంలో పాల్గొని కౌన్సిలర్లను సన్మానించి సభని ఉద్దేశించి ప్రసంగించిన మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ వస్పరి శంకరయ్య,మాజీ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి-వెంకటేష్, బేతి రాములు, హరినాథ్, ఫిలిప్, గ్యాధపాక నాగరాజు, కూతాటి అంజన్,తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వచ్చి విధుల్లో చేరిన నూతన కలెక్టర్ ను సత్కరిస్తున్న రాజపేట కాంగ్రెస్ నాయకులు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 26:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూతనంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా గురువారం విధుల్లో చేరిన అనురాగ్ జయంత్ ను కలసి సత్కరించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపారు. కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ ఇంజ నరేష్ తదితరులున్నారు.

## యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న రఘునాథపురం భజన మండలి

ధార్మిక సాహిత్య సంగీత సభలలో రఘునాథపురం భజన మండలి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 26:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కొండపైన స్వామివారి సన్నిధిలో ఏర్పాటుచేసిన ధార్మిక సాహిత్య సంగీత సభల మండపం వద్ద గురువారం రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి సన్నిధిలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ధార్మిక సాహిత్య సంగీత సభ యందు హాజరై భజన కార్యక్రమం ప్రదర్శించినందుకు గాను శ్రీ వెంకటేశ్వర భజన మండలి భక్త బృందాన్ని అభినందించి దేవస్థానం శ్రీ స్వామివారి ప్రశంసా పత్రంతో పాటు శ్రీ స్వామివారి మహా ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర భజన మండలి సభ్యులు బీతోజు వెంకటేశం, వల్లకాటి బాబురావు, పాశి కంటి ఉపేందర్,కటకం సంతోష్, బింగి శివరాజ్ ,బెజగం ఆత్మలింగం, కటకం హరినాథ్, బింగి పాండురంగం,గుజ్జ రామచంద్రం,భీమనపల్లి రమేష్, కటకం నాగేష్,సామల భాస్కర్, ఏంగల్ దాస్ నాగేష్,భోగ శ్రీనివాస్,రేగొండ వెంకటేశం, ఆడెపు బాబు,కటకం గణేష్, బిజ్జాల ఈశ్వర్,లోక మల్లేశం, గొట్టిపాముల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు భద్రతపై పోలీసుల దృష్టి.. డ్రైవర్లకు అవగాహన...





**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** నగరంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు మాధాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఎన్‌సీసీ కార్పొరేట్ కార్యాలయంలో డ్రైవర్లు, ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌హెచ్‌వో మాధాపూర్ ట్రాఫిక్ పీఎస్ తెలిపిన వివరాల ప్రకారం ఆర్ఐ శ్రీకాంత్, ఆర్ఎస్ఐ రాఘవేందర్ మరియు సిబ్బంది పాల్గొని వేగ నియంత్రణ, లేన్ క్రమశిక్షణ, రోడ్డు ప్రమాదాలకు దారితీసే నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రమాదాలు, మొబైల్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, సీట్‌బెల్ట్--హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతపై వివరించారు. పాదచారులు, ఇతర వాహనదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచిస్తూ రక్షణాత్మక డ్రైవింగ్ ద్వారా ప్రాణనష్టం తగ్గించవచ్చని పోలీసులు పేర్కొన్నారు.







## స్వామి అమ్మవార్లను దర్శించుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ అనురాగ్ జయంతి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 26:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో గురువారం నూతన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా అనురాగ్ జయంతి పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్వామి అమ్మ వార్ల ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూల మాలతో స్వాగతం పలికి గర్భాలయంలోని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు హాజరు వచ్చిన మండపంలో వేద ఆశీర్వచనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో భవాని శంకర్,ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్ర చార్యులు,ఉప ప్రధాన అర్చకులు వజ్జల లక్ష్మణాచార్యులు , ఆలయ అధికారులు సీతారామ చార్యులు,రాజన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# బతికేపల్లి అంగన్‌వాడీలో సూపర్వైజర్ 'అతి' ఉత్సాహం..!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** తల్లుల ఆందోళన.. టీచర్ టర్మినేషన్ వెనుక అసలు కథేంటి? సొంత భవనం ఉన్నా సెంటర్ షిఫ్టింగ్ ఎందుకు?పెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామంలోని 6వ నంబర్ అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ ఇప్పుడు వివాదాలు ముసురుకుంటున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, ఉన్నతాధికారుల కంటే ముందే అతి ఉత్సాహం ప్రదర్శిస్తున్న ఒక సూపర్వైజర్ తీరుపై స్థానిక మహిళలు మండిపడుతున్నారు. తల్లుల ఆవేదన గ్రామస్థులు మరియు లబ్ధిదారులు శ్రీతమ గోడును వెళ్లబోసుకున్నారు. "గత మూడు రోజులుగా సెంటర్ మూసి ఉంది, మాకు అందాల్సిన పౌష్టికాహారం అందడం లేదు" అని తల్లులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు సెంటర్ ఎందుకు తీయడం లేదు? టీచర్‌ను ఎందుకు తొలగించారు? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పే నాథుడే లేదని వారు ఆరోపిస్తున్నారు.?సొంత భవనం ఉన్నా.. షిఫ్టింగ్ కు కుట్ర!?ఈ కేంద్రానికి సంబంధించి గ్రామంలోనే ప్రభుత్వ భవనం అందుబాటులో ఉన్నప్పటికీ, సూపర్వైజర్ దాన్ని వేరే చోటికి మార్చాలని చూడటం అనేక అనుమానాలకు తావిస్తోంది. తల్లులు మరియు స్థానికుల ఇష్టానికి వ్యతిరేకంగా, కేవలం తన వ్యక్తిగత నిర్ణయాలతో కేంద్రాన్ని తరలించాలని చూడటం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు.?టీచర్ టర్మినేషన్ - ఒక వేధింపుల పర్వం ఇంతకుముందు కోర్టు నుండి స్టే తెచ్చుకుని విధుల్లో చేరిన అంగన్‌వాడీ టీచర్‌ను, మళ్ళీ పాత కారణాలతోనే రెండోసారి టర్మినేట్ చేయడం చూస్తుంటే ఇది కేవలం వేధింపులేనని స్పష్టమవుతోంది. సూపర్వైజర్ ఇచ్చిన తప్పుడు రిపోర్టుల వల్లే ఈ పరిస్థితి వచ్చిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అక్రమాల పుట్ట: యాప్‌లో తప్పుడు లెక్కలు**

- అన్నిటికంటే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, క్షేత్రస్థాయిలో సెంటర్ మూసి ఉన్నా, టీచర్ మరియు ఆయా విధుల్లో లేకపోయినా.. చీఫ్ యాప్‌లో మాత్రం సెంటర్ ఓపెన్ ఉన్నట్లు సూపర్వైజర్ చూపిస్తున్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించే చర్యేనని గ్రామస్థులు మండిపడుతున్నారు.
- డిమాండ్: వెంటనే జిల్లా అధికారులు స్పందించి, తల్లులు ఇచ్చిన వీడియో రికార్డులను ఆధారంగా చేసుకుని విచారణ జరపాలి. అతి ఉత్సాహం ప్రదర్శిస్తూ, బాధితులకు అన్యాయం చేస్తున్న సూపర్వైజర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బతికేపల్లి గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



## మీకోసం సుప్రీం కోర్టుకు కూడా వెళ్లి కొట్లాడతాము

**అక్రమ కూల్చివేతల గురించి శాసనసభ ,శాసనమండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాము**

**ఖమ్మం వెలుగుమట్ల బాధితులకు కేటీఆర్ భరోసా**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** మీకోసం సుప్రీం కోర్టుకు కూడా వెళ్లి కొట్లాడతామని ఖమ్మం వెలుగుమట్ల బాధితులకు కేటీఆర్ భరోసా ఇచ్చారు.ఇదే స్థలంలో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మీకు ఇల్లు కట్టించి, గృహప్రవేశాలు చేసే బాధ్యత మాది అని తేల్చి చెప్పారు.ఈ అక్రమ కూల్చివేతల గురించి శాసనసభ శాసనమండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాము. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇదే స్థలంలో మీకు ఇల్లు కట్టించి ఇస్తామని కేసీఆర్ మీకు చెప్పమన్నాడు.ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమా అని ప్రశ్నించారు.శత్రుదేశం మీద దండ యాత్రకి పోయినట్లు 4000 మంది పోలీసులతో మీ మీద దాడి చేశారు.నేను మిమ్మల్ని పరామర్శించి అండగా ఉండడానికి వస్తుంటే పోలీసులను పెట్టి నన్ను ఆపే ప్రయత్నం చేశారు.వీళ్ళు తప్పు చేయపోతే ముగ్గురు మంత్రులు వున్నా ఒక్క మంత్రి కూడా బయటకి వచ్చి సమాధానం చెప్పలేదు.రాత్రికి రాత్రి ఆర్డిఓ ని ట్రాన్స్ఫర్ చేసి తప్పించుకోవాలని చూస్తున్నారు.





## శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా బాలానగర్ పోలీసుల స్పెషల్ డ్రైవ్



**బాలానగర్, ఫిబ్రవరి 26 (క్రైమ్ మిర్రర్):** శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ లక్ష్యంగా సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గురువారం రాత్రి బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో గురుమూర్తి నగర్ ఎర్ర గోడలు ప్రాంతాలలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో ఏకంగా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు. పోలీసులు ప్రధానంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లను విస్తృతంగా తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులపై జరిమానాలు విధించడంతో పాటు కొన్ని వాహనాలను సీజ్ చేశారు. అనంతరం ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ తరహా తనిఖీలు చేపట్టినట్టు స్పష్టం చేశారు. వాహనదారులు విధిగా సహకరించాలని సూచించారు. వాహన యాజమానులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని, నిబంధనల మేరకు నంబర్ ప్లేటు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.



## ఎంసీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

**మందమర్రి, ఫిబ్రవరి 26( క్రైమ్ మిర్రర్):** మందమర్రి ఏరియాలో సింగరేణి ఎన్సీడబ్ల్యుఏ ఉద్యోగుల కోసం గురువారం స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్‌లో క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకతతో ఈ ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.మందమర్రి ఏరియా పరిధిలో మొత్తం 101 క్వార్టర్లను యాజమాన్యం ప్రకటించగా, అదే సంఖ్యలో 101 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం సీనియార్టీ ప్రాతిపదికన 17 మంది ఎన్సీడబ్ల్యుఏ ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించినట్లు డీవైపీఎం ఆసిఫ్ తెలిపారు. క్వార్టర్స్ కేటాయింపు ప్రక్రియలో ఎటువంటి అనుమానాలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, సివిల్ ఈ.ఈ రాజు, మేనేజ్‌మెంట్ ట్రైనీ ఐఈడీ శ్యామ్, ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాలెండర్ ను ఆవిష్కరించిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి.





**కామారెడ్డి క్రైమ్ మిర్రర్ న్యూస్ :** కామారెడ్డి పురపాలక చైర్ పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి గురువారం సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ సలీం ప్రతినిధులు కలిసి చైర్ పర్సన్ ఉమారాణికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం సమాచార హక్కు చట్టం 2005 నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను చైర్ పర్సన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ సమాచార హక్కు పరిరక్షణ కమిటీ ప్రతినిధులు అందరూ సమాచార హక్కు చట్టం- 2005 కామారెడ్డి జిల్లాలో పగడ్బందీగా అమలు కొరకు మీరు చేస్తున్న అవగాహన సదస్సులు,ప్రజలను జాగృతం చేసే కార్యక్రమాల గురించి సభ్యులందరికీ చైర్ పర్సన్ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సహా చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ సలీం,జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్,జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య,రాష్ట్ర సలహాదారులు కేతు రమణారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వి భాస్కర్,ప్రతినిధులు జిల్లా జాయింట్ సెక్రెటరీ మహిళా విభాగం భాగ్యలక్ష్మి,ఉపాధ్యక్షులు కాసర్ల లింగ,పట్టణ కార్యదర్శి బొట్టు రవి,జిల్లా సలహాదారులు శ్రీకాంత్ అబుల్ రెడ్డి,బట్టు శ్రీనివాస్, సుధాకర్,ఎండి అన్వర్ గౌరీ,జావిద్,మహ్మద్ కరీం,రామచంద్ర పటేల్,తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి, కోదండరామ స్వామి ఆలయం పున:ప్రతిష్ట మహోత్సవం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 26 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీ లో శ్రీ అభయాంజనేయ స్వామి సమేత కోదండరామ స్వామి వారి ఆలయం పున:ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి పి ఎస్ సి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ రాజ్ తనదైన మార్క్ - మెదక్ జిల్లా పాలనకు కొత్త నిర్వచనం

- రెండేళ్లలో సమగ్రాభివృద్ధి: మెదక్ జిల్లా రూపురేఖలు మార్చిన కలెక్టర్
- 24x7 ఆన్ డ్యూటీ -- ప్రజల మధ్యే పాలన సాగించిన రాహుల్ రాజ్
- విద్యే ఊపిరిగా... ఎస్ఎస్సి ఫలితాల్లో 97% సాధించిన మెదక్
- పాఠశాలే కార్యాలయం -- విద్యార్థులకు పాఠాలు చెప్పిన కలెక్టర్
- వైద్య రంగంలో కఠిన క్రమశిక్షణ -- ఆరోగ్య కేంద్రాల్లో పారదర్శక పాలన
- రోడ్డు ప్రమాదాలపై గట్టి పోరాటం -- మరణాల సంఖ్య గణనీయంగా తగ్గింపు
- ఈ-ఆఫీస్, పేపర్‌లెస్ పాలన -- వినూత్న ఆలోచనలతో ముందడుగు
- భూ భారతి దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం -- 10 వేల కేసుల క్లియరెన్స్
- 2,500 పెండింగ్ ఫైళ్ల పరిష్కారం -- అధికార యంత్రాంగానికి వేగం
- పేదలే అతిథులు -- సంక్షేమంలో పారదర్శకతకు ప్రతీకగా కలెక్టర్
- కవిగా, కలెక్టర్‌గా -- ప్రజల మనసు గెలిచిన అరుదైన అధికారి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ -- పాలన కాదు... ప్రజాసేవకు జీవితం
- రెండేళ్లలో మెదక్ జిల్లా సమగ్రాభివృద్ధికి దిశానిర్దేశం చేసిన అధికారి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ -- పాలన కాదు... ప్రజాసేవకు జీవితం





**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 26:** మెదక్ జిల్లా చరిత్రలో కొన్ని కాలాలు ప్రత్యేకంగా గుర్తుండిపోతాయి. అలాంటి ప్రత్యేక అధ్యాయానికి నాంది పలికిన వ్యక్తి రాహుల్ రాజ్. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన పాలనలో "ఆదేశాలు--అమలు" అనే సాంప్రదాయ విధానం మారి, "ప్రజల మధ్య ఉండే పాలన" అనే కొత్త సంస్కృతి మొదలైంది.

**పాలనకు మానవ ముఖం రాహుల్ రాజ్:**

రాహుల్ రాజ్ పాలనకు ప్రధాన లక్షణం మానవీయత. కార్యాలయ గదులకే పరిమితమయ్యే కలెక్టర్ కాదు ఆయన. సమస్య ఉన్న చోటే పాలన ఉండాలనే ఆలోచనతో గ్రామాలు, గూడేలు, పాఠశాలలు, ఆసుపత్రులే ఆయన కార్యాలయాలయ్యాయి. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు మాత్రమే కాదు -- సాధారణ ప్రజలు కూడా నేరుగా కలెక్టర్‌ను కలిసే అవకాశం లభించడం ఆయన పాలనకు ప్రత్యేక గుర్తింపుగా మారింది.

**24x7 ఆన్ డ్యూటీ -- మాట కాదు, కార్యాచరణ:**

"కలెక్టర్ అంటే 24ఇ7 ఆన్ డ్యూటీ" అనే భావనను ఆచరణలో చూపించిన అధికారి రాహుల్ రాజ్. 2025 సంవత్సరంలో సుమారు 300 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. రాత్రి అయినా, సెలవు రోజైనా, పండుగైనా -- ప్రజా సమస్య ఉందంటే అక్కడ కలెక్టర్ కనిపించారు. ఇదే జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన సందేశం ఇచ్చింది.

**విద్య ఆయన ఊపిరి:** రాహుల్ రాజ్‌కు విద్య ఒక శాఖ మాత్రమే కాదు... అది ఆయన ఊపిరి. జిల్లాలో విద్యాశాఖలో ఆయన తీసుకొచ్చిన మార్పులు దీర్ఘకాల ప్రభావం చూపే విధంగా ఉన్నాయి. ఎస్ఎస్సి ఫలితాల్లో 93 శాతం నుంచి 97 శాతం ఉత్తీర్ణత సాధించడం

ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ప్రోత్సాహం గ్రౌండ్ బేస్డ్ లెర్నింగ్ విధానాన్ని పటిష్టంగా అమలు ఇవి కేవలం గణాంకాలు కావు -- ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల నమ్మకం పెరిగిన సూచికలు. పాఠశాలలకు వెళ్లి విద్యార్థులతో నేరుగా మాట్లాడటం, తరగతుల్లో పాఠాలు బోధించడం ఆయన సహజ నైజం. సైన్స్, గణితం వంటి క్లిష్ట విషయాలను సులభంగా అర్థమయ్యేలా చెప్పి, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసిన గురువుగా ఆయన పేరు మార్మోగింది. రాత్రి--పగలు అనే తేడా లేకుండా విద్యార్థుల సందేహాలను తీర్చిన కలెక్టర్‌గా ప్రత్యేక గుర్తింపు పొందారు.

**వైద్య రంగంలో కఠినత్వంతో కూడిన క్రమశిక్షణ:**

వైద్య రంగంలో ఆయనది డిఫరెంట్ స్టైల్. జిల్లాలోని ఆరోగ్య కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయించడం ద్వారా పారదర్శకత తీసుకువచ్చారు. డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వర్తించేలా కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. అదే సమయంలో రోగులకు మానవీయ సేవలు అందాలన్నదే ఆయన ప్రధాన లక్ష్యం.



**రోడ్డు ప్రమాదాల నివారణ -- గణాంకాల్లో కనిపించిన మార్పు:**

రోడ్డు ప్రమాదాలు జిల్లా కోసం పెద్ద సవాలుగా మారిన సమయంలో, అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని నిరంతర సమీక్షలు నిర్వహించారు. 2024లో 350 మరణాలు నమోదైతే, 2025లో వాటిని 287కి తగ్గించడం సాధ్యమైంది. ఇది కేవలం సంఖ్యల తగ్గుదల కాదు వందల కుటుంబాల్లో విషాదం తప్పిన కథ.

**పాలనలో వినూత్న ఆలోచనలు:**

ఈ-ఆఫీస్, పేపర్‌లెస్ విధానం, ప్లాస్టిక్ నిషేధం వంటి కార్యక్రమాలు పాలనకు వేగం, పారదర్శకత తీసుకొచ్చాయి. భూ భారతి కింద దాదాపు 10,000



దరఖాస్తులు శాశ్వత పరిష్కారం వివిధ శాఖల్లో 2,500 పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ ఇవి అధికార వ్యవస్థలో నమ్మకాన్ని పెంచిన కీలక అడుగులు.

**కవిగా, మనసు గెలిచిన అధికారి:** కఠినమైన పాలనా బాధ్యతల మధ్య కూడా రాహుల్ రాజ్‌లో ఒక సున్నితమైన కళాకారుడు ఉన్నాడు. కవిగా పాటలు రాసి, ప్రజల భావోద్వేగాలను తన రచనల ద్వారా పలికించగలగడం ఆయన ప్రత్యేకత. అధికారిగా మాత్రమే కాదు -- ఒక సృజనాత్మక వ్యక్తిగా కూడా జిల్లా ప్రజల మన్ననలను పొందారు.

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బదిలీ:**

రాహుల్ రాజ్ పాలనను ఒక్క మాటలో చెప్పాలంటే -- అధికారం కాదు, అంకితభావం. విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి... ప్రతి రంగంలో ప్రజల జీవితాల్లో మార్పు కనిపించేలా చేసిన జిల్లా కలెక్టర్‌గా ఆయన పేరు మెదక్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా ఉంది.

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి**

**మెదక్ జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. నూతన కలెక్టర్ కలెక్టరేట్ కు చేరుకోగానే జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగ రావు, మెదక్ ఆర్డీవో రమాదేవి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. గురువారం మెదక్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యత చేపట్టిన కలెక్టర్ కు జిల్లా అధికారులు జిల్లా అధికారులు పూల మొక్కల తో స్వాగతం పలికి మర్యాదగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను నెరవేర్చుతూ ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. ఇంటర్, పదో తరగతి పరీక్షల గురించి డీఈఓ ను, ఇంటర్ విద్యార్థి గారిని అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించాలన్నారు.

## వెలుగుమట్లలో భూదాన్ భూముల బాధితులకు అక్కడే పట్టాలి ఇచ్చి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

### బి ఆర్.పి.ఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకరికంటి



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం జిల్లా కేంద్రం వెలుగుమట్ల ప్రాంతంలో గత పది సంవత్సరాలుగా నివాసం ఉంటున్న నిరుపేదల గుడిసెలను బలవంతంగా కూల్చివేయడం దుర్మార్గమైన, హేయమైన చర్య. భూదాన్ భూముల్లో పేదలు నిర్మించుకున్న ఇళ్లను ధ్వంసం చేసి, భారీ పోలీసు బలగాలతో రెవెన్యూ యంత్రాంగం ఖాళీ చేయించడం మానవ హక్కుల ఉల్లంఘనగా రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఆర్.పి.ఐ అత్త వాలే )పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకరికంటి సంజీవరావు అభివర్ణిస్తూ తీవ్రంగా ఖండించారు . ప్రజా పాలన, ఇందిరమ్మ రాజ్యం అనే ముసుగులో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై దౌర్జన్యానికి పాల్పడటం అన్యాయం. రాజ్యాంగబద్ధంగా ప్రతి మనిషికి జీవించే హక్కు ఉంది. భూదాన్ భూములపై ప్రభుత్వానికి ఏకపక్ష హక్కులు లేవు. పది సంవత్సరాలుగా అక్కడ నివసిస్తున్న పేదలను రోడ్డున పడేయడం అమానుషం

**అని ఆగ్రహం వ్యక్తం చేశారు.**

ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి, భూదాన్ భూముల్లోనే పేదలకు అక్కడే పట్టాలి ఇచ్చి, శాశ్వత గృహ నిర్మాణం చేపట్టి ,అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి. నిరాశ్రయులైన కుటుంబాలకు తక్షణమే తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి అన్నారు. పేదల పక్షాన ఆర్.టి.ఐ (అతేవాలే) పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తుంది. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరికంటి సంజీవ రావు తెలిపారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 31.07 కుంటల భూదాన్ భూమి మొత్తం కబ్జా అయినట్లు ఉందని , ఇది పేదలకే అప్పగించాలని కోరారు. ఈ విషయంపై తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు , కేంద్రమంత్రి ఆతావాలే దృష్టికి తీసుకెళ్లగా ఆయన కూడా పేదలకు అక్కడే భూములు పట్టాలిచ్చి , ఇల్లు నిర్మించి ఇవ్వాలని చెప్పడం జరిగిందని నకరికంటి సంజీవరావు తెలిపారు .

## యువత సంఘ్ ఆదర్శాలను అనుసరించి సమాజ సేవలో ముందుండాలి: వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 26 (క్రైమ్ మిర్రర్) :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ మాతృభూమికి సేవ చేస్తూ సాగించిన సంఘ్ ప్రయాణాన్ని ఆవిష్కరించే 'శతక్' చలనచిత్రాన్ని కూకట్ పల్లి నియోజకవర్గ స్వయం సేవకులు, బిజెపి కార్యకర్తల కోసం ప్రత్యేక ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక షోను కూకట్ పల్లి 'వై' జంక్షన్‌లోని "లేక్ షోర్ మాల్" లో వడ్డేపల్లి రాజేశ్వరరావు సౌజన్యంతో ప్రదర్శించారు. రాజేశ్వరరావు నియోజకవర్గంలోని సంఘ సేవకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఈ చిత్రాన్ని వీక్షించారు. కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి సమిష్టిగా "నమస్తే సదా వత్సలే " అంటూ ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ దేశభక్తి, వ్యక్తిత్వ వికాసం, సామాజిక సేవకు అంకితభావంతో శతాబ్ద కాలంగా నిరంతరం సేవలందిస్తోందని అన్నారు. "వ్యక్తి వికాసం నుంచి దేశ వికాసం" అనే లక్ష్యంతో సంఘ్ చేసిన కృషి దేశ సమగ్రత, సంస్కృతి పరిరక్షణకు ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. యువత సంఘ్ ఆదర్శాలను అనుసరించి సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సేవకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ధ్వజస్థంభ ప్రారంభోత్సవ వేడుకలో ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ లో శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ ధ్వజస్థంభం ప్రారంభోత్సవానికి జనసేన నాయకులు పండుగ సూర్య, పండుగ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నందగిరి సతీష్, బొర్రా వెంకట్ అప్పారావు, కొల్లా శంకర్, వేముల మహేష్, కిషోర్ నాగరాజు, మండలి అనిల్,బడే విశ్వేశ్వర్ రావు, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, చిట్టి బాబు, ప్రభుచైతన్య, రణదీప్, సుదర్శన్, రాము, మురళి, పులగం సుబ్బు, అప్పారావు, మాధవి, ప్రదీప్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.





## కిష్టాపురంలో ఘనంగా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణం

మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా వైభవంగా నిర్వహిస్తారు..బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రోజు స్వామి వారి తిరు కళ్యాణోత్సవం వేద మంత్రోచరణలతో వైభవంగా నిర్వహించడం జరిగింది..భక్తులు పెద్ద సంఖ్యలో కళ్యాణంలో పాల్గొని పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు.వేణుగోపాలస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు..ఉత్సవాలకు సహకరించిన దాతలకు,గ్రామస్తులకు ఆలయ కమిటీ చైర్మన్ మునుకుంట్ల మల్లయ్య,కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యములో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..ఆలయ చైర్మన్ మునుకుంట్ల మల్లయ్య గౌడ్,సర్పంచ్ మాలుగు శ్రీను,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు,జాజుల అంజయ్య గౌడ్,మునుకుంట్ల పరమేశ్,పోగుల సుధాకర్,,మాజీ సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు..

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 27-2-2026


# జన సేన పార్టీ 'ఉద్యమి' సభ్యత్వ నమోదు ప్రారంభం

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసినచిరాగ్ ప్రజిత్ గౌడ్



**క్రైమ్ మిర్రర్ చేవెళ్ల:** తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల పార్లమెంట్ అధ్యక్షుడు చిరాగ్ ప్రజిత్ గౌడ్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. కార్యక్రమానికి శ్రీకారం చుట్టే ముందు చేవెళ్లలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇది కేవలం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మాత్రమే కాదని, ఒక సామాజిక--రాజకీయ ఉద్యమమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ వాటి పరిష్కార దిశగా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశ, కొత్త రాజకీయ శక్తి అవసరమని వ్యాఖ్యానించారు. గతంలో దోపిడి పాలనను చూశామని, ఇకపై అభివృద్ధి దిశగా నూతన ఉత్తేజంతో ముందుకు సాగాల్సిన సమయం వచ్చిందన్నారు. జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్‌కే పరిమితమైన పార్టీ కాదని, హైదరాబాద్‌లో ఆవిర్భవించిన తెలంగాణ ఆధారిత రాజకీయ శక్తి అని స్పష్టం చేశారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సాధారణ యువతకు రాజకీయ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సభ్యత్వం ద్వారా యువతకు రాజకీయ అవగాహనతో పాటు నాయకత్వ శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలోని యువకులను నాయకులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. యాక్టివ్ సభ్యత్వం పొందిన వారికి ప్రమాద బీమా సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో రూ.5 లక్షలు, శాశ్వత దివ్యాంగులైన పక్షంలో రూ.2 లక్షల బీమా అందజేస్తామని చెప్పారు. ప్రమాదవశత్తు ఆసుపత్రి ఖర్చులకు రూ.50 వేల వరకు భరోసా సాయం అందించనున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అనివార్య కారణాలతో బాధపడిన వారికి ఇప్పటికే చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ఫిబ్రవరి 26 నుంచి మార్చి 10 వరకు కొనసాగుతుందని, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా తన తాత, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే చిరాగ్ ప్రతాప్ లింగం రాజకీయ ప్రస్థానాన్ని స్మరించారు. బాల్యం నుంచే రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్న ప్రతాప్ లింగం, మర్రి చెన్న రెడ్డి, వందేమాతరం రామచంద్రారావు, స్వామి రామానంద తీర్థలతో కలిసి నిజాం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. వృత్తిరీత్యా జర్నలిస్టుగా పనిచేసిన ఆయన, 1977 సార్వత్రిక ఎన్నికల్లో జనతా పార్టీ తరఫున చేవెళ్ల అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి, కాంగ్రెస్ అభ్యర్థి కొండ వెంకట రంగారెడ్డి పై విజయం సాధించారని వివరించారు. ప్రతాప్ లింగం గౌడ్ 1982లో గుండెపోటుతో మరణించారని తెలిపారు. పేదల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆయన, మొయినాబాద్ మండలం సూరంగల్ గ్రామంలో నిరుపేదలకు భూములు దానం చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, అజయ్, దివాకర్, మహేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృష్టి కి భూదాన్ భూముల ఆక్రమణ సమస్య

### అర్హులైన పేదలకు న్యాయం

### భూకబ్జా దారులపై చట్ట పరమైన చర్యలు

### డి.సి.సి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో) :** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల లో ఆక్రమణ కు గురైన గుడిసెలు కూల్చివేత సమస్యను పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృష్టి కి తీసుకెళ్లినట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగుమట్ల ఖమ్మం అర్బన్ మండలంలోని సర్వే నంబర్లు 147,148,149 లలో మొత్తం విస్తీర్ణం ఎకరాలు 62.07 గుంటలు .అందులో ఎకరాలు 31.07 గుంటలు భూదాన్ భూమిగా నమోదు చేయబడ్డాయనీ,ఈ భూమిని కల్వల రాజా రామారావు భూదాన్ ఉద్యమం క్రింద దానం చేయడం జరిగిందనీ,అప్పటి నుండి ఈ భూమి భూదాన్ యజ్ఞ బోర్డు ఆధీనంలో ఉన్నదనీ,కాలక్రమేణ భూమిపై ఆక్రమణలు జరిగి దాదాపు పది సంవత్సరాల క్రితం 450 మంది భూమిని ఆక్రమించారన్నారు. ఈ ఆక్రమణదారులు తమకు భూదాన్ బోర్డు ద్వారా కేటాయింపులు జరిగాయని తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించగా,పోలీస్ వారి విచారణ ప్రకారం ఓ పి డి ఆర్ అనే సంస్థ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, వారిని ఉసిగొలిపి ఖరీదైన భూమిని ఆక్రమణ చేయించారని ఈ నేపథ్యంలో 2019 లో తహసీల్దారు విచారణ జరిపి భూదాన్ బోర్డు జారీచేసిన ఉత్తర్వులు అన్ని నకిలీవని సంబంధిత గిర్దావర్ గారిని భూమిని స్వాధీన పరుచుకోవలసినదిగా ఉత్తర్వులు జారీ చేశారన్నారు.

ఇదిలా ఉండగా పరమేశ్వరి దాఖలు చేయగా కోర్ట్ 10 మందికి స్టే ఇవ్వడం జరిగిందని,అట్టి ఉత్తర్వులపై కొందరు హైకోర్టులో దాఖలు చేయగా , హైకోర్టు తాత్కాలిక సస్పెన్షన్ ఇచ్చి ఈ భూమి వివాదం సి సి ఎల్ ఏ తేల్చాలని ఆదేశించింది కాగా హైకోర్టు ఆదేశానుసారం భూదాన్ యజ్ఞ బోర్డు ప్రభుత్వ రెవెన్యూ కార్యదర్శి సమగ్ర విచారణ జరిపి 810 మందికి కేటాయింపులు రికార్డులలో లేవనితేల్చి ఖాళీ చేయాలని ఆనాడే నోటీసులు జారీ చేశారని అన్నారు .2019 లో గత ప్రభుత్వ హయాంలో భూదాన్ భూమి ఆక్రమణదారులను ఖాళీ చేయించడానికి ప్రయత్నం జరిగినదన్నారు

# గ్రామ సచివాలయాలు..వార్డుల మార్పు

### పంచాయితీరాజ్ చట్టసవరణకు అసెంబ్లీ ఆమోదం

### స్వర్ణగ్రామం, స్వర్ణవార్డులుగా ఇక పిలుపు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీ శాసనసభలో గ్రామ, వార్డు సచివాలయాల చట్ట సవరణ బిల్లుకు ఆమోదం లభించింది. ఈ బిల్లు ద్వారా రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయాలను ఇకపై స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా పిలుస్తారు. గురువారం మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంతో పనిచేస్తోందని, ఈ విజన్‌కు అనుగుణంగా సచివాలయాల విధుల్లో మార్పులు చేశామని మంత్రి వివరించారు. అందుకు తగినట్లుగా సచివాలయాల పేర్లను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా మారుస్తూ చట్ట సవరణను ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనిపై ఈ ఏడాది జనవరిలో గవర్నర్ గెజిట్ ద్వారా ఆర్డినెన్స్ జారీ చేశారన్నారు మంత్రి. సచివాలయాలు చాలా చోట్ల అ÷-దదె భవనాల్లో నడుస్తున్నాయని, ప్రభుత్వ భవనాలున్న చోటికి వాటిని మారుస్తున్నామని మంత్రి తెలిపారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బందికి పదోన్నతులు కల్పిస్తామని, అన్ని విభాగాల్లో సిబ్బందికి పదోన్నతులు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారిని గవర్నింగ్ బాడీగా నియమించామని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ÷ూయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.. వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు ఈ చట్ట సవరణ ఉపయోగపడుతుందన్నారు. స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డుల పేర్లు ప్రజలను మానసికంగా సిద్ధం చేస్తాయని అన్నారు. రాయలసీమలో ఉద్యాన పంటలు ఎక్కువగా ఉండటంతో అక్కడి సిబ్బందిలో హార్టికల్చర్ నిపుణులను నియమించవచ్చని సూచించారు. అభివృద్ధికి అసలైన చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చాలన్నారు. సంపద సృష్టించే క్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు అన్నారు. విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని సచివాలయాల ద్వారా అమలు చేస్తోందని చెప్పారు.

# ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

### వసలదారుల పట్ల అనుసరిస్తున్న విధానంపై కోర్టు ఆగ్రహం

**న్యూయార్క్(క్రైమ్ మిర్రర్):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆ దేశ న్యాయస్థానాల్లో వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ప్రపంచ దేశాలపై సుంకాల విషయాల ఇప్పటికే కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు రాగా.. తాజాగా వలసదారుల విషయంలోనూ అదే అనుభవం ఎదురైంది. అక్రమ వలసదారులను వారికి సంబంధం లేని ఇతర దేశాలకు తరలించడాన్ని అక్కడి ఫెడరల్ కోర్టు తప్పుబట్టింది అక్రమ వలసదారుల విషయంలో ట్రంప్ కార్యవర్గం తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ మసాచుసెట్స్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి తీర్పునిచ్చారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులను టా÷-గ్గ÷ట్ చేసిన సంగతి తెలిసిందే. అక్రమ వలసదారులను అమెరికా నుంచి గ్వాటమాల, దక్షిణ సూడాన్, కోస్టారికా వంటి ఇతర దేశాలకు తరలించారు. దీంతో ఈ తరలింపు ముప్పును ఎదుర్కొంటున్న వలసదారులు కోర్టులో దావా వేశారు. దావాపై తాజాగా న్యాయస్థానంలో విచారణ జరిగింది. సరైన భద్రతా చర్యలు తీసుకోకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, తగిన సమయం ఇవ్వకుండా వారికి సంబంధం లేని వేరే దేశాలకు తరలించడం చట్ట విరుద్ధమని కోర్టు తీర్పునిచ్చింది (÷బిటసజీ ఇనీబీసబి తిపపతిణసజీబితినీని ఇజీబ). ట్రంప్ కార్యవర్గం నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగానికి 15 రోజుల సమయం ఇచ్చింది.



# ప్రైవేట్ విద్యుత్ బస్సులకు ఆర్టీసీ డిపోలు

### ఆర్టీసికి ప్రయోజకరం కాదన్న లెఫ్ట్

### పునరాలోచన చేయాలని సిపిఎం లేఖ

**అమరావతి క్రైమ్ మిర్రర్:** ప్రయివేటు విద్యుత్ బస్సులకు ఆర్‌టిసి డిపోలను అప్పగించడాన్ని ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. పిఎంఇ పేరుతో ప్రయివేటు విద్యుత్ బస్సులను పూణెలికు చెందిన పినాకల్ కంపెనీ నిర్వహిస్తున్నట్లు, దానికోసం 11 డిపోలకు చెందిన 12 స్థలాలను వారికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పత్రికల్లో వార్తలు రావడం ఆందోళనకరమని తెలిపారు. పిఎం ఇ-బస్సు సేవ పథకంలో గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు పద్ధతిలో ప్రయివేటు సంస్థల ద్వారా బస్సులు నిర్వహించే పద్ధతి అటు ఆర్‌టిసికి, ఇటు ప్రజలకు ప్రయోజనం కాదని పేర్కొన్నారు. విజయవాడలోని విద్యాధరపురం, గుంటూరు-2, నెల్లూరు-2, తిరుపతిలో మంగళం డిపోలను పూర్తిగా, మరో ఎనిమిది డిపోలను పాక్షికంగా ప్రయివేటు వారికి ఇవ్వాలని ఆర్‌టిసి ఉత్తర్వులివ్వడం, మనుగడకు, ప్రజల ప్రయోజనాలకు నష్టకరమని పేర్కొన్నారు. మరికొన్ని సిఎన్‌జి బస్సులనూ నడపనున్నట్లు వార్తలొస్తున్నాయని, ఈ కొత్త విధానంపై కార్మిక సంఘాలతో, నిపుణులతో చర్చించడంతో పాటు, ఇతర రాష్టాల్లో్ర అమలుతీరుపై సమగ్రంగా అధ్యయనం చేసిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకోవాలని కోరారు. విద్యుత్ బస్సులను నడపాల్సి వస్తే దశలవారీ ఆర్‌టిసి సంస్థ ద్వారానే నడపాలని, అందుకు అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయం వుండాలని తెలిపారు. విద్యుత్ బస్సుల పేరుతో ప్రయివేటు కన్సార్టియంలకు రూ.కోట్లు విలువ చేసే డిపోలు, స్థలాలను ఇచ్చేసే ప్రతిపాదనలు అంతిమంగా ఆర్‌టిసికి, ప్రజల ప్రయోజనాలకు నష్టం కలుగజేస్తాయని వివరించారు. స్త్రీ శక్తి పథకం అమలు వల్ల ప్రయాణికుల రద్దీ పెరిగిందని, సిబ్బందిపై పని ఒత్తిడి పెరిగిందని తెలిపారు. డిమాండ్‌కు అనుగుణంగా 4 వేల బస్సులు, 11 వేల మంది ఉద్యోగుల అవసరం వుందని కార్మిక సంఘాలు చెబుతున్నాయని, డిపోలను విస్తరించి రవాణా సౌకర్యాలను మరింత పెంచాల్సి వుందని పేర్కొన్నారు. డిపోల ప్రయివేటీకరణను ఉపసంహరించుకుని, రద్దీకి అనుగుణంగా బస్సులను, సిబ్బందిని నియమించాలని శ్రీనివాసరావు కోరారు.

# ప్రత్యక్షకలియుగ దైవం శ్రీ సత్యసాయిబాబా

- సత్య సాయి బాబా వాటర్ ప్రాజెక్టును యధావిధిగా కొనసాగించండి.
- 596 మంది కార్మికులకు న్యాయం చేయాలి
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి, క్రైమ్ మిర్రర్:** కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రజలకు శ్రీ సత్యసాయిబాబా తాగునీరు తీసుకొచ్చిన ప్రత్యక్ష కలియుగ దైవమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. రాయలసీమ ప్రాంతంలో నీటి దాహర్తిని తీర్చడానికి సత్యసాయి వాటర్ ప్రాజెక్టును ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల దాహోర్తిని తీర్చడానికి 1997లో ప్రారంభించారన్నారని తెలిపారు. విజయవాడ అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సత్యసాయి త్రాగునీటి పథకం లో ఎదురవుతున్న ఇబ్బందులను, కార్మికుల సమస్యలను ఆమె అసెంబ్లీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాజెక్టు కింద 273 వ్యక్తిగత ప్రాజెక్టులు 19 ఇతర స్కీములు మరో 5 మిగతా స్కీమ్ లు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇందులో 1341 గ్రామాలకు 16.41 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు అందిస్తోందన్నారు. అయితే ఈ సత్యసాయి ప్రాజెక్టును ఈ మధ్య జిల్లా పరిషత్ బోర్డు కు అప్పగించడం జరిగిందన్నారు. దీనివల్ల ప్రజలకు సక్రమంగా నీటి సరఫరా జరిగే అవకాశం తక్కువగా ఉందని ప్రజల్లో ఆందోళన కలుగుతుందన్నారు. జిల్లా పరిషత్ కింద ఈ ప్రాజెక్టు ఉంటే నిర్వహించడం కూడా ఎంతో కష్టమన్నారు. మరి ముఖ్యంగా ఈ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు అనేది భగవాన్ శ్రీ సత్య సాయి బాబా డ్రీమ్ ప్రాజెక్టు అన్నారు. ప్రభుత్వం తక్షణం సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టును జిల్లా పరిషత్ నుంచి తొలగించి తిరిగి సత్యసాయి త్రాగినీటి పథకంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పథకంలో పని చేస్తున్న 596 మంది కార్మికులకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను ఆమె ప్రత్యేకంగా కోరారు.

# అసైన్డ్ భూముల చట్టసవరణకు అసెంబ్లీ ఆమోదం

### సౌర విద్యుత్ సంస్థలకు లీజుకు ఇచ్చేలా చట్టం


### రాష్ట్రంలో 10వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టుల లక్ష్యం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో అసైన్డ్ భూముల చట్ట సవరణ బిల్లును రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ.. అసైన్డ్ భూములను సౌర విద్యుత్ సంస్థలకు లీజుకు ఇచ్చేలా చట్టసవరణ చేశామని.. హరిత ఇంధన సంస్థలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కర్బన ఉద్గారాలు సున్నాకు తీసుకురావటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 10వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటవుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 7 లక్షల 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని అంచనా వేస్తున్నామన్నారు. గతంలో ఇలాంటి ప్రాజెక్టులకు అసైన్డ్ భూములు తీసుకోవడం సాధ్యమయ్యేది కాదని, చట్ట సవరణ ద్వారా అసైన్డ్ భూములు లీజుకు ఇచ్చే వెసులుబాటు కలుగుతోందని మంత్రి తెలిపారు. తద్వారా అసైన్డ్ భూముల యజమానులకు అ÷-దదె రూపంలో ఆదాయం వస్తుందన్నారు. రెండేళ్లకు ఒకసారి లీజు మొత్తాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటి వరకు వివిధ ప్రభుత్వాలు కలిపి 35 లక్షల ఎకరాల భూములను అసైన్డ్ చేశాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.




# ధోతీ-స్టైల్‌లో స్టార్ హీరోయిన్.. డ్రెస్ ధర ఎన్ని లక్షలో తెలుసా?

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఫ్యాషన్ మారథాన్‌లో సందడిగా కనిపించింది. ఆపై తన కొత్త సినిమా ది బ్లఫ్ ప్రెస్ టూర్‌లో పాల్గొని అందరి చూపు తనవైపు తిప్పుకుంది. హాలీవుడ్ దర్శకులు రూసో బ్రదర్స్ ది బ్లఫ్ చిత్రాన్ని తెరకెక్కించారు. ఫిబ్రవరి 25న అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. ఇంగ్లీష్‌తోపాటు తెలుగులో కూడా ఈ చిత్రం విడుదల కానుంది. ఈ మూవీలో ప్రియాంక చోప్రా ఒక సముద్రపు దొంగ పాత్రలో నటించింది. క్రూరమైన హింసాత్మక గతాన్ని వదిలేసి తన కుటుంబాన్ని కాపాడుకోవాలనుకునే ఒక మహిళ చేసే పోరాటమే ఈ సినిమా అసలు కథ. ది బ్లఫ్ మూవీ ప్రెస్ టూర్‌లో సరికొత్త డ్రెస్‌లో ప్రియాంక చోప్రా పాల్గొంది. ఖరీదైన ధోతీ-స్టైల్ దుస్తులు ధరించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ దుస్తులను జిమ్మెర్మాన్ బ్రాండ్ నుండి తయారు చేశారు. లూనా డ్రేప్డ్ హారేమ్ ప్యాంట్స్ ధర రూ. 1.43 లక్షలు, కోఆర్డినేటింగ్ సిల్క్ శాటిన్ షిఫాన్ టాప్ ధర రూ.77వేలు. మొత్తం ధర సుమారు రూ. 2.20 లక్షలు అని తెలుస్తోంది. లో-బ్యాక్ డిజైన్‌తో చేసిన ఈ ధోతీ డ్రెస్ చాలామందిని ఆకట్టుకుంది.రాజమౌళి, మహేశ్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'వారణాసి' (ఋతీఋఋంఱ). ఇందులో ప్రియాంక చోప్రా మందాకిని అనే ప్రధాన పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. వారణాసి మూవీతో హాలీవుడ్ నుంచి ఆమె తిరిగి ఇండియన్ సినిమాకు వస్తుంది. బాలీవుడ్, హాలీవుడ్ ఇండస్ట్రీలలో ప్రియాంక తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది.







## మూడుముళ్ల బంధంతో ఒక్కటైన విరోష్

### పెళ్లి ఫోటోలను షేర్ చేసిన రష్మిక

ఉదయ్‌పూర్: విజయ్ దేవరకొండ, రష్మిక మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. గురువారం ఉదయం 10.10కి రష్మిక మెడలో విజయ్ మూడు ముళ్ళు వేశారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను రష్మిక అభిమానులతో పంచుకుంటూ 'హాయ్ మై లవ్స్.. నా భర్తను మీకు పరిచయం చేస్తున్నా మిస్టర్ విజయ్ దేవరకొండ ' అని పేర్కొన్నారు. ఇకపోతే పరిమిత సంఖ్యలోనే పెళ్లి వేడుకకు అతిథులు హాజరయ్యారు. ఇరు కుటుంబ సభ్యుల మధ్య వేడుక జరిగిందని సమాచారం. 4న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేశారు.



## అమెరికా వీసా కష్టాలతో గాయపడ్డ సింహం

### ట్రైజర్ విడుదలలో నటదర్శకుడు తరుణ్ భాస్కర్

నూతన తరహా సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ మరోసారి వార్తల్లో నిలిచారు. 'పెళ్లి చూపులు'తో టాలీవుడ్‌కు న్యూ ఏజ్ కథనం ఎలా ఉండాలో చూపించిన ఆయన, 'ఈ నగరానికి ఏమైంది' సినిమాతో కల్ట్ ఫాలోయింగ్ సంపాదించారు. దర్శకుడిగానే కాకుండా నటుడిగానూ వరుస చిత్రాలతో బిజీ అవుతున్న తరుణ్ భాస్కర్ ఇప్పుడు 'గాయపడ్డ సింహం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రానికి కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి కథానాయికలుగా నటించారు. దర్శకుడు పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరించడం విశేషం. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్ కలిపిన 'ట్రైజర్' ను తాజాగా విడుదల చేశారు. విడుదలైన ట్రైజర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. కామెడీ, వ్యంగ్యం, యాక్షన్ అంశాలను కలగలిపి సరదాగా రూపొందించినట్లు కనిపిస్తోంది. కథాంశం విషయానికి వస్తే? అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసుకునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుంది.

## మృణాళ్ చుట్టూ పెళ్లి రూమర్లు

బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో డేటింగ్, పెళ్లి రూమర్లతో హాట్ టాపిక్‌గా నిలుస్తున్నారు. ఈ రూమర్స్ మధ్య బాలీవుడ్ హీరో చేసిన పని హాట్ టాపిక్‌గా మారింది. యంగ్ హీరో సిద్ధాంత్ చతుర్వేది మృణాల్‌పై పూల వర్షం కురిపించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. మృణాల్ ఠాకూర్, సిద్ధాంత్ చతుర్వేది కలిసి నటించిన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' ప్రమోషన్లలో భాగంగా ఈ జంట ఒక ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవెంట్ వేదిక బయట ఫొటోగ్రాఫర్లతో మాట్లాడుతున్న మృణాల్‌పై సిద్ధాంత్ గొడుగులో నింపుకుని తెచ్చిన పూలతో అకస్మాత్తుగా పూల వర్షం కురిపించాడు. దీనికి మృణాల్ ఇచ్చిన స్మైల్ రియాక్షన్ నెటిజన్లను ఆకట్టుకుంది. అక్కడితో ఆగని సిద్ధాంత్, అదే ప్రమోషనల్ ఈవెంట్ స్టేజ్‌పైనా మరోసారి మృణాల్‌పై పూలు చల్లాడు. ఈ రెండు ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో వీరిద్దరి మధ్య ఏదైనా ప్రత్యేక బంధం ఉందా అనే చర్చలు మొదలయ్యాయి. అభిమానులు, నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తూ ఊహాగానాలు పెంచుతున్నారు. మరోవైపు మృణాల్ ఠాకూర్ తమిళ స్టార్ హీరో ధనుష్‌తో డేటింగ్‌లో ఉందనే వార్తలు కూడా కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14న వీరిద్దరి పెళ్లి జరుగుతుందనే రూమర్లు వచ్చినప్పటికీ మృణాల్ టీమ్ వాటిని ఖండించింది. అవి కేవలం పుకార్లేనని స్పష్టం చేసింది. అయినప్పటికీ ఈ డేటింగ్ వార్తలు మాత్రం పూర్తిగా చల్లారలేదు. సిద్ధాంత్‌తో మృణాల్ తరచుగా కలిసి కనిపించడం కూడా కొత్త చర్చలకు దారితీస్తోంది. అయితే వీరిద్దరూ కలిసి సినిమా చేస్తున్న కారణంగా ప్రమోషన్లలో భాగంగానే కలుస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. 'దో దీవానే షెహర్ మే' చిత్రం ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానుండగా, అడివి శేష్‌తో కలిసి నటించిన తెలుగు సినిమా 'డెకాయిట్' ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమవుతోంది.





## ఎ పుష్ప 2 తర్వాత బన్నీ నెక్ట్స్ స్టెప్.. జోడీగా ప్రభాస్ హీరోయిన్..!

'పుష్ప 2'తో దేశవ్యాప్తంగా అల్లు అర్జున్ స్టార్‌డమ్ ఏ స్థాయికి చేరిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాస్ ఇమేజ్‌ను పాన్-ఇండియా రేంజ్‌లో మరింత స్ట్రాంగ్‌గా ఎస్టాబ్లిష్ చేసిన ఈ సినిమా తర్వాత బన్నీ చేసే ప్రతి ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్-ఇండియా సినిమాలో నటిస్తున్నాడు. హై ఎనర్జీ యాక్షన్, గట్టి ఎమోషన్, కమర్షియల్ టచ్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా బన్నీ కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అట్లీ ప్రాజెక్ట్ పూర్తయ్యాక అల్లు అర్జున్ పూర్తిగా డిఫరెంట్ కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రావాలని ప్లాన్ చేస్తున్నాడట. అదే క్రమంలో ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన అల్లు అర్జున్ -- లోకేష్ కనగరాజ్ కాంబినేషన్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 'ఖైదీ', 'విక్రమ్', 'లియో', 'కూలీ' వంటి సినిమాలతో ఇంటెన్స్ నరేషన్, స్టైలిష్ యాక్షన్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేష్ కనగరాజ్‌తో బన్నీ సినిమా అంటే సహజంగానే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ సినిమా పాన్-ఇండియా స్థాయిలో రూపొందనుండగా, యాక్షన్‌తో పాటు ఎమోషనల్ డెప్త్ కూడా బలంగా ఉండనుందని సమాచారం. లోకేష్ మార్క్ రియలిస్టిక్ టోన్‌కు అల్లు అర్జున్ ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ జతకలిస్తే ఓ ఫ్రెష్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ వస్తుందని అభిమానులు భావిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్‌లు ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత గ్రాండ్‌గా నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎంపికపై తాజాగా ఆసక్తికరమైన ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్‌ని ఫీమేల్ లీడ్‌గా తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ప్రభాస్‌తో 'సాహో'లో నటించడం ద్వారా తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రద్ధా, ఇటీవల 'స్త్రీ 2' సినిమాతో తన నటనకు విమర్శకుల ప్రశంసలు, అవార్డులు కూడా అందుకుంది. ఆ సినిమా తర్వాత ఆమె చేసే ప్రతి ప్రాజెక్ట్‌పై నార్త్‌తో పాటు సౌత్‌లోనూ ఆసక్తి పెరిగింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.